# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
21-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 3

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ప్రజలందరికీ బీమా

## రేషన కార్డు ఉన్న 1.15 కుటుంబాలకు ఇన్సూరెన్స్

## కుటుంబ పెద్ద ఎలా మరణించినా రూ.5 లక్షల పరిహారం

ఏ కుటుంబ పెద్ద అయినా అకాల మరణం చెందితే.. ఆ కుటుంబం చిన్నాభిన్నమవుతుంది! ఆర్థిక ఆసరా లేని పేద, మధ్య తరగతి కుటుంబాలైతే రోడ్డునపడతాయి! రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఇటువంటి దుస్థితి ఎదురు కాకూడదనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది! దేశంలో ఎక్కడా లేని విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రకటించింది.

**రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు..**

**మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు**



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన 2 నుంచి దీనిని అమలు చేయనుంది. రాష్ట్రంలో రేషన కార్డులు కలిగిన 1.15 కోట్ల కుటుంబాలకూ ఈ పథకం వర్తించనుంది. దీంతోపాటు పలు కొత్త పథకాలను 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ప్రభుత్వం ప్రకటించింది. రూ.3,24,234 కోట్లతో భారీ బడ్జెట్ ను ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టివిక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు.

2లో

- ఇందిరమ్మ జీవిత బీమా పేరిట ప్రభుత్వం కొత్త పథకం
- ఇంటర్ విద్యార్థులకూ ఇక అల్పాహారం, మధ్యాహ్న భోజనం
- ప్రభుత్వోద్యోగులకు ఆరోగ్య పథకం.. రూ.1.2 కోట్ల ప్రమాద బీమా
- చేయూత పథకం కింద మరో రెండు లక్షల పింఛన్లు
- బడ్జెట్లో కొత్త పథకాలను ప్రకటించిన రేవంత్ సర్కారు
- రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర 2026-27 సంవత్సర బడ్జెట్



## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

- ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు
- మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్
- పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది
- భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు

2లో

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

### అప్పులకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ

### బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి: అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో



## క్యాబినెట్‌లోకి రాములమ్మ!

### భారీ ప్రక్షాళన దిశగా రేవంత్

### మంత్రివర్గంలో మార్పులు

### కొత్తగా ముగ్గురు ఎంట్రీ

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పంచాయితీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతో పార్టీలో ప్రక్షాళనకు దిగుతున్నారు. ఒక్క పార్టీ మాత్రమే కాదు ప్రభుత్వంలో కూడా ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. మంత్రివర్గంలో మార్పులపై కసరత్తు చేస్తున్నారు. ఇంకోవైపు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మార్పు ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఈ మార్పులు ఉండనున్నాయి. మరోవైపు తెలంగాణ క్యాబినెట్ లోకి విజయశాంతి ఎంట్రీ ఉంటుందన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. ఆమెతో పాటు కొత్తగా ముగ్గురు క్యాబినెట్ లోకి రానున్నట్లు ప్రచారం సాగుతోంది. తెలంగాణలో

2లో



## జగన్‌కు తప్పని కుటుంబ పోరు!

### తన కుమార్తె పిల్లలను అన్యాయం చేస్తున్నాడు అంటున్న విజయమ్మ

### అన్న అనే పదానికి కలంకం అంటున్న షర్మిల

### తన తండ్రి హత్య నిందితులను కాపాడుతున్నాడు అంటూ వైయస్ సునీత

3లో

## విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన!

### తెలంగాణలో పదో తరగతి పరీక్షలు రద్దు

### ఒకటి నుంచి 12వ తరగతి వరకు ఏకీకృత విద్యా విధానం

### దూకుడుగా సీఎం రేవంత్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు రేవంత్ సర్కార్ గట్టిగా ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్లు తెలుస్తోంది.

2లో



## అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా? ఊడుతుందా?

### గవర్నర్ కోర్టులో బంతి

### ఏప్రిల్ నెలాఖరులోగా ఎమ్మెల్సీ అయితే సేఫ్

### లేకుంటే కష్టమే

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో ఇప్పుడు అందరి దృష్టి మంత్రి అజారుద్దీన్ పై ఉంది. మొన్ననే ఆయన మంత్రి అయ్యారు. అయితే ఆయన చట్టసభల్లో సభ్యుడు కారు. కానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు ఆయనను మంత్రివర్గంలోకి తీసుకున్నారు సీఎం రేవంత్. అయితే ఆ ఎన్నికల్లో అది వర్కౌట్ అయింది. ముస్లిం ఓటు బ్యాంకు పై ప్రభావితం చేసింది. కానీ ఇప్పుడు అసలు సమస్య అజారుద్దీన్. ఎందుకంటే మంత్రిగా ఎన్నికైన ఆయన ఆరు నెలల లోపు చట్టసభల్లో సభ్యుడు కావాలి. ఆ ఆరు నెలలు ఇప్పుడు సమీపిస్తోంది. ఏప్రిల్ నెలాఖరకు ఈ గడువు పూర్తి కానుంది.

2లో

## తీవ్ర అసంతృప్తితో ఆ బిజెపి సీనియర్.. కూటమిపై ఫైర్!

### ప్రభుత్వ పెద్దలపై సుజనా చౌదరి కినుక

### మంత్రి పదవి దక్కక పోయేసరికి అసహనం



**క్రైమ్ మిర్రర్, ఏపీ:** బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి అసంతృప్తితో ఉన్నారా? కూటమి ప్రభుత్వ చర్యలను ఆయన తప్పుపడుతున్నారా? తిరుమల వ్యవహారాల్లో

2లో

## వైసిపి వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్!

- చివరికి పాత సన్నిహితుడినే ఆశ్రయించిన జగన్మోహన్ రెడ్డి
- ఇరు వర్గాల మధ్య కుదిరిన ఒప్పందం
- త్వరలో రంగంలోకి పీకే

**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ పార్టీ ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తోంది. కానీ ఆ ప్రయత్నాలు ఏవి వర్కౌట్ కావడం లేదు. వ్యూహాలు పనిచేయడం లేదు. ఈ తరుణంలో జగన్మోహన్ రెడ్డి పునరాలోచనలో పడ్డారు. జాతీయస్థాయిలో వేరుమోసిన వ్యూహకర్తలను ఆశ్రయించారు. అయితే వారంతా సోషల్ మీడియా స్ట్రాటజిస్టులే కానీ.. తన పార్టీకి తగ్గ వ్యూహాలు అమలు చేయలేరని జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.





## అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా? ఊడుతుందా?

దీంతో ఎమ్మెల్యేగా కానీ.. ఎమ్మెల్సీగా గాని అజారుద్దీన్ ఎంపిక కావాల్సిన అనివార్య పరిస్థితి ఇప్పుడు ఎదురైంది.

**ముందుగానే ప్రతిపాదనలు..:** అయితే అజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకోక మునుపే ఎమ్మెల్సీగా ఆయన పేరు సిఫార్సులు చేస్తూ గవర్నర్కు ప్రతిపాదనలు పంపించింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయడానికి గవర్నర్ కు పంపడం.. దీనిపై సుప్రీం కోర్టులో కేసు పడిన నేపథ్యంలో మళ్లీ ప్రతిపాదన పంపాల్సి వచ్చింది. రెండోసారి ప్రొఫెసర్ కోదండరాం తో పాటు అజారుద్దీన్ పేరును సిఫార్సు చేశారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న నేపథ్యంలో గవర్నర్ పెండింగ్లో పెట్టారు. గత నెలలో ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రభుత్వ వాదనలు విన్న అనంతరం ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని తీర్పు చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరికీ ఎమ్మెల్సీలుగా ఆమోదముద్ర లభిస్తుందని అంతా భావించారు. కానీ అలా జరగలేదు. దీంతో ప్రభుత్వ పెద్దల నుంచి గవర్నర్ పై ఒత్తిడి పెరిగింది. కానీ ఇంతలో గవర్నర్ బదిలీ అయ్యారు. కొత్త గవర్నర్ వచ్చారు.

**కొత్త గవర్నర్ వద్ద పంచాయితీ..:** ఇటీవల తెలంగాణకు కొత్త గవర్నర్ గా శివప్రసాద్ శుక్ల వచ్చారు. ఆయన ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో కాకలు తీరిన యోధుడు. అక్కడి సీఎం యోగి ఆదిత్యనాథ్ తోనే పోటీపడిన నేత. బిజెపి భావజాలం వంట పట్టించుకున్న నాయకుడు. అటువంటి నేతను తీసుకొచ్చి తెలంగాణకు గవర్నర్గా నియమించింది బిజెపి హై కమాండ్. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ టెన్షన్ కూడా అదే. ఒకవేళ రకరకాల కొర్రీలు పెట్టి ఎమ్మెల్సీల నియామకాన్ని గవర్నర్ అడ్డుకుంటే మాత్రం మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవి ఊడిపోవాల్సిందే. అదే జరిగితే తెలంగాణలో రేవంత్ సర్కార్ నవ్వుల పాలు కావడం ఖాయం. అందుకే అందరి దృష్టి ఇప్పుడు తెలంగాణ మంత్రి అజారుద్దీన్ పై ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పెద్దల తీరుపై ఆగ్రహంగా ఉన్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఇటీవల సుజనా చౌదరి పొలిటికల్ గా యాక్టివ్ పెంచారు. అటు బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా కూడా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తరచూ పర్యటనలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నారు. నిధుల దుర్వినియోగానికి చెక్ చెబుతూ దూకుడుగా ముందడుగు వేస్తున్నారు. బిజెపి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఇటీవల ప్రభుత్వ పెద్దల తీరుపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. కేవలం తనకు మంత్రి పదవి రాలేదన్న ఆవేదనతోనే ఆయన అలా వ్యవహరిస్తున్నారన్న టాక్ అయితే మాత్రం ఉంది.

**దక్కని మంత్రి పదవి..**

మొన్నటి ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు సుజనా చౌదరి. ఆ ఎన్నికల్లో గెలిచిన ఆయన మంత్రి పదవి ఆశించారు. కానీ వివిధ సమీకరణలో భాగంగా ఆయనకు ఛాన్స్ దక్కలేదు. బిజెపి ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కు మంత్రి పదవి దక్కింది. అయితే విస్తరణలో కూడా ఛాన్స్ వస్తుందా లేదా అనే అనుమానం ఉంది. కేవలం మంత్రి పదవి వస్తుందని భావించిన చౌదరి.. ఎంపీగా కాకుండా ఎమ్మెల్యేగా పోటీ చేశారు. కానీ మంత్రి పదవి దక్కకపోయేసరికి ఆయన అసంతృప్తికి గురైనట్లు వార్తలు ఉన్నాయి. అయితే ఇప్పుడు విస్తరణలో ఛాన్స్ ఉంటుందని నమ్మిన ఆయనకు.. ఈసారి కూడా అటువంటి అవకాశం లేదని తెలుస్తుండడం తోనే అసంతృప్త వ్యాఖ్యలు చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది.

**టిడిపిలోనే సుదీర్ఘకాలం**

తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పని చేశారు సుజనా చౌదరి. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయనకు 2010లో తొలిసారిగా రాజ్యసభ పదవి వచ్చింది. 2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా మారింది తెలుగుదేశం. ఆ సమయంలో టిడిపి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సృజనా చౌదరికి కేంద్రమంత్రి పదవి దక్కింది. 2014 నుంచి 2018 వరకు మోడీ మంత్రి వర్గంలో కేంద్ర సైన్స్, టెక్నాలజీ సహాయ మంత్రిగా పనిచేశారు. 2016లో రెండోసారి టిడిపి తరఫున రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. కేంద్రమంత్రిగా ఉంటూనే రాజ్యసభలో టిడిపి పక్ష నేతగా వ్యవహరించారు. 2018లో తెలుగుదేశం ఎన్డీఏ నుంచి బయటకు రావడంతో కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశారు.

**అనూహ్యంగా బిజెపిలోకి..**

2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. ఆ సమయంలో రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సుజనా చౌదరి భారతీయ జనతా పార్టీలో చేరారు. సాటి టిడిపి రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, టీజీ వెంకటేష్, గరికపాటి మోహన్ రావు లతో కలిసి బిజెపిలోకి వెళ్లారు. అయితే ఆ ఎన్నికల్లో టిడిపి ఓడిపోవడంతో పార్టీని రక్షించేందుకుగాను.. బిజెపిని కూల్ చేసేందుకు గాను చంద్రబాబు సుజనా చౌదరిని బిజెపిలోకి పంపించారని ఒక ప్రచారం ఉంది. అందుకు తగ్గట్టుగానే టిడిపిని బిజెపికి దగ్గర చేశారు. 2024లో పొత్తులో కీలకంగా వ్యవహరించారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి మంత్రి పదవి వస్తుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆ చాన్స్ దక్కకపోయేసరికి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మరి ఆ ప్రచారంలో నిజం ఎంత ఉందో తెలియాలి.

## వైసిపి వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్!

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఒకప్పటి తన వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ను ఆశ్రయించినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ఇప్పటివరకు సేవలందించిన రుషిరాజ్ సింగ్ కు కాదని కొత్తవారిని ఎంపిక చేసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది.

**తనకంటూ ఒక ముద్ర..:** ప్రశాంత్ కిషోర్ రాజకీయ వ్యూహకర్తగా తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి వ్యూహకర్తగా తొలిసారిగా వ్యవహరించారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ 2014లో అధికారంలోకి వచ్చేందుకు తన సేవలు అందించారు. అటు తర్వాత పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీకి సైతం రాజకీయ వ్యూహకర్తగా సేవలు అందించారు. గెలిచేందుకు విలువైన సూచనలు అందించగలిగారు. దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలకు గెలుపు కోసం అవసరమైన సలహాలు సూచనలు అందించడంలో ముందంజలో నిలిచారు ప్రశాంత్ కిషోర్. ఈ క్రమంలో కొన్ని రాష్ట్రాల్లో ఫెయిలయ్యారు. మరికొన్ని చోట్ల సక్సెస్ అయ్యారు. అయితే దేశంలో వ్యూహకర్తల వ్యవస్థలో మాత్రం ముందంజలో నిలిచారు ప్రశాంత్ కిషోర్.

**గతంలో జగన్ పాదయాత్ర సమయంలో..:** 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. ఆ సమయంలోనే దేశంలో రాజకీయ పార్టీలకు వ్యూహకర్తగా సేవలందిస్తూ వచ్చారు ప్రశాంత్ కిషోర్. తన ఐపాక్ టీం తో రాజకీయ వ్యూహాలను అందిస్తున్న ప్రశాంత్ కిషోర్ ను జగన్మోహన్ రెడ్డి ఆశ్రయించారు. వారి మధ్య ఒప్పందం కూడా జరిగింది. 2017లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధమయ్యారు. సన్నాహక సమావేశంలో ప్రశాంత్ కిషోర్ ను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు జగన్ మోహన్ రెడ్డి. అలా 2019 ఎన్నికల్లో వ్యూహాలను అందించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయ తీరాల వైపు నడిపించారు ప్రశాంత్ కిషోర్. కానీ 2019 ఎన్నికల తర్వాత ప్రశాంత్ కిషోర్ ను వదులుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఐదేళ్లపాటు రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఐప్యాడ్ సేవలందించింది. కానీ 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమిని తప్పించలేకపోయారు.

**రాజకీయాల వైపు వెళ్ళినా.. :** ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్త కొలువును వదులుకొని బీహార్లో సొంత రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. కానీ అక్కడ ఎన్నికల్లో బీహార్ ప్రజలు ప్రశాంత్ కిషోర్ పార్టీని ఆదరించలేదు. తిరిగి వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ మారిపోతారని ప్రచారం ప్రారంభం అయింది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జగన్మోహన్ రెడ్డి ప్రశాంత్ కిషోర్ ను ఆశ్రయించినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. సరైన ప్యాకేజ్ ఇస్తే మరోసారి సేవలందించేందుకు ప్రశాంత్ కిషోర్ సిద్ధంగా ఉన్నట్లు కూడా తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# క్యాబినెట్‌లోకి రాములమ్మ!

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్న తరుణంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కొంతమంది మంత్రుల మార్పు ఉంటుందన్న సంకేతాలు కూడా తెలంగాణ కాంగ్రెస్ నుంచి అందుతున్నాయి.

**మరో డిప్యూటీ సీఎం గా బీసీ నేత..**

తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నారు. డిప్యూటీ సీఎం గా భట్టి విక్రమార్క ఉన్నారు. అయితే డిప్యూటీ సీఎం గా మరో బీసీ నేతకు చాన్స్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీగా ఉన్న విజయశాంతిని గతంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రివర్గంలోకి తీసుకుంటారని కూడా తెలుస్తోంది. పీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ గౌడ్ ను మంత్రివర్గంలోకి తీసుకొని.. పిసిసి అధ్యక్ష బాధ్యతలు మరొకరికి ఇస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్లో ఇద్దరి మంత్రులను తప్పించడం ఖాయం అని కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను మంత్రివర్గంలోకి తీసుకొని బీసీల కోటాలో డిప్యూటీ సీఎం హోదా కల్పిస్తారని కూడా టాక్ నడుస్తోంది.

**మహేష్ కుమార్ గౌడ్ కు ఛాన్స్..**

ప్రస్తుతం తెలంగాణ డిప్యూటీ సీఎం గా ఎస్సీ వర్గం నుంచి భట్టి విక్రమార్క ఉన్నారు. దామోదర్ రాజ నరసింహ, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులుగా కొనసాగుతున్నారు. బీసీల నుంచి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండ సురేఖలు ఉన్నారు. వీరితో పాటు మరొకరిని డిప్యూటీ సీఎం గా తీసుకుంటే బీసీలకు మరింత ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుంది. ఒకవేళ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆయన స్థానంలో మరో నేతకు అవకాశం ఇస్తారు. ప్రధానంగా పొన్నం ప్రభాకర్ పేరు టిపిసిసి అధ్యక్షుడిగా వినిపిస్తోంది.

**విజయశాంతి కీలకం**

తెలుగు చిత్ర పరిశ్రమలో విజయశాంతి తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. లేడీ సూపర్ స్టార్ గా ఎదిగారు. ప్రారంభంలో కెసిఆర్ తో తెలంగాణ ఉద్యమంలో బలంగా పనిచేశారు విజయశాంతి. తరువాత అదే కెసిఆర్ తో విభేదించి బిజెపి, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్లో ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటే కీలక మంత్రిత్వ శాఖను అప్పగిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే తెలంగాణ రాజకీయాల్లో విజయశాంతి మరోసారి కీలకం అవుతారు.

## విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన!

వచ్చే విద్యా సంవత్సరం నుంచి సమూల ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. జాతీయస్థాయిలో విద్యావ్యవస్థను అధ్యయనం చేసి తెలంగాణలో ప్రవేశపెడతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో ఇకనుంచి టెన్త్ పరీక్షలను తొలగించనున్నట్లు కూడా సూత్రప్రాయంగా చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే విధానంలో విద్యాబోధన చేసేందుకు కసరత్తు జరుపుతున్నట్లు సమాచారం. జాతీయస్థాయిలో ప్లస్ 2 విధానం అమల్లో ఉంది. అదేవిధంగా తెలంగాణలో అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**ఎస్ ఎస్ సి సర్టిఫికెట్ బోర్డు రద్దు..:** విద్యా వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా తెలంగాణలో సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ బోర్డు తొలగించనున్నారు. పదో తరగతి పరీక్షలకు కూడా ఇకనుంచి పెట్టబోరని తెలుస్తోంది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుల్లో భాగంగా తెలంగాణ సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 200 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. నర్సరి నుంచి 12వ తరగతి వరకు ఏకీకృత విధానం.. పదో తరగతి బోర్డు పరీక్షల రద్దు.. నిరంతర మూల్యాంకనం.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య ఆధారిత విద్య పై దృష్టి సారించింది తెలంగాణ సర్కార్.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 100 మండలాల్లో 200 అత్యున్నత ప్రమాణాలతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేయనుంది. నర్సిరెడ్డి నుంచి 12వ తరగతి వరకు ఒకే పాఠశాల ప్రాంగణంలో విద్యను అందించే విధానం అందుబాటులోకి రానుంది. ఇది విద్యార్థులపై భారాన్ని తగ్గిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఇకపై నిరంతర మూల్యాంకనం..:** ఇప్పటివరకు విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకం. కానీ సాంప్రదాయ పదో తరగతి బోర్డు పరీక్షలను బదులుగా.. నిరంతర మూల్యాంకనం ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసి అందుకు అనుగుణంగా బోధన అందించేందుకు సిద్ధపడుతోంది. కాలేజీ ఎడ్యుకేషన్ పూర్తయిన వెంటనే ఉద్యోగం వచ్చేలా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసే పాఠ్యాంశాలకు ఇకనుంచి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విద్యాసంస్థలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక నియంత్రణ సంస్థను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ బడులను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడం, మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్పులతోనే విద్యారంగంలో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు.

# ప్రజలందరికీ బీమా

**పథకాలకు పెద్దపీట**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతోపాటు పాత, కొత్త పథకాలన్నింటికీ కలిపి ఈసారి ఏకంగా రూ. 1,45,591 కోట్లను కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వీటికి కేవలం రూ. 1,04,329 కోట్లను మాత్రమే కేటాయించగా.. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ. 41,262 కోట్లను అదనంగా కేటాయించడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో రూ. 3,04,965 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. దీనికి రూ. 19,269 కోట్లను పెంచి రూ. 3,24,234 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను సమర్పించింది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 2,34,406 కోట్లు కాగా; మూలధన వ్యయం రూ. 47,267 కోట్లుగా ప్రతిపాదించారు. అంటే... పాత బడ్జెట్ కంటే కొత్త బడ్జెట్ 6.31 శాతం ఎక్కువ. బడ్జెట్లో సాగు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఈ రెండు రంగాలకే మొత్తం బడ్జెట్లో 26.66 శాతం నిధులు కేటాయించారు. ఇందులో వ్యవసాయం, సహకారం, పశు సంవర్ధక, మత్స్య, సాగునీటిపారుదల వంటి రైతు సంబంధిత శాఖలకు 14.59 శాతం నిధులు; ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా, శిశు సంక్షేమానికి 12.07 శాతం నిధులు కేటాయించారు. రైతు సంబంధిత శాఖలకు రూ. 47,323 కోట్లు కోటాయించారు.

**విద్యకు అత్యంత ప్రాధాన్యం..**

విద్యా శాఖకు బడ్జెట్లో ఏకంగా రూ. 26,674 కోట్లు కేటాయించారు. అనేక కొత్త పథకాలను ప్రకటించారు. ఇప్పటి వరకూ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం మాత్రమే అందుబాటులో ఉండగా.. ఇకనుంచి, ఈ పథకాన్ని ఇంటర్మీడియట్ వరకూ విస్తరించనున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నారు. ఇక ప్రభుత్వోద్యోగులు, పింఛనుదారులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు దాదాపు 23,51,000 మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రకటించారు. అలాగే, ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 1.2 కోట్ల బీమా వర్తించనుంది. 60 ఏళ్ల వరకు రూ. 10 లక్షల టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 2 కోట్ల కవరేజీ వర్తిస్తుంది. ఈ పథకం, 7.57 లక్షల ఉద్యోగులు, పెన్షనర్లకు వర్తించనుంది. తాజా బడ్జెట్‌లో కొత్తగా మరో 2 లక్షల మందికి చేయూత పింఛన్లను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ. 14,861 కోట్లనే తాజా బడ్జెట్‌లోనూ కేటాయించింది.

### ఆరు గ్యారెంటీలకు తగ్గిన నిధులు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఈసారి నిధులను తగ్గించడం గమనార్హం. రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి ఆరు గ్యారెంటీలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 56,024 కోట్లను కేటాయించింది. కానీ.. తాజా బడ్జెట్‌లో రూ. 5,371 కోట్లను తగ్గించి, రూ. 50,713 కోట్లను కేటాయించింది. ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికే నిధులు తగ్గాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్లకు రూ. 12,571 కోట్లను కేటాయించిన ప్రభుత్వం.. రాబోయే ఆర్థిక సంవత్సరానికి రూ. 5,500 కోట్లతోనే సరిపెట్టింది. ఇక్కడ రూ. 7,071 కోట్లకు కోత పెట్టింది. అయితే.. ఇప్పటి వరకూ సన్న వడ్లకే బోనస్ ఇస్తున్న ప్రభుత్వం.. ఇకనుంచి పంటలకు బోనస్ ఇస్తామని బడ్జెట్లో ప్రకటించింది. సన్న వడ్లకు బోనస్ కింద రూ. 1800 కోట్లుగా ఉన్న కేటాయింపులను రూ. 3,500 కోట్లకు పెంచింది.

## బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

హైదరాబాద్,మార్చి20(ఆర్ఎన్ఎ): తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి ఃురిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ. 2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు.

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్టాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ. 2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ. 4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
ఎడిటోరియల్
3
శనివారం
21-3-2026

భారతదేశం పచ్చని పొలాలు, చెమట చుక్కను నమ్ముకున్న రైతన్నలు ఉన్న దేశం. కానీ, నేడు ఆ పచ్చని పొలాల్లో విషాద ఛాయలు అలముకుంటున్నాయి. విత్తనం వేస్తే పంట పండుతుందన్న నమ్మకం సన్నగిల్లుతోంది. భూమిని నమ్ముకున్న రైతును, నకిలీ విత్తన మాఫియా నిలువునా వంచిస్తోంది. ఇది కేవలం ఒక వ్యాపార మోసం కాదు, కోట్లాది మంది అన్నదాతల ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి. ఈ వ్యవస్థాగత వైఫల్యానికి బాధ్యులెవరు?వ్యవసాయానికి ప్రాణం విత్తనం. ఒక రైతు తన పొలంలో విత్తనం నాటుతున్నాడంటే, అది కేవలం గింజ కాదు తన పిల్లల చదువు, ఇంటి ఆడపడుచు పెళ్ళి, ముసలి తల్లిదండ్రుల మందుల ఖర్చు ఇలా తన సర్వస్వాన్ని ఆ మట్టిలో దాస్తున్నాడని అర్థం.



# మట్టిలో కలిసిన రైతు కలలు: నకిలీ విత్తనాల విషవలయం!

కానీ, నేడు ఆ నమ్మకాన్ని కొందరు స్వార్థపరులు సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రతి ఏటా ఖరీఫ్, రబీ సీజన్లు వచ్చాయంటే చాలు, నకిలీ విత్తన గాయాల తాలూకు ఆర్తనాదాలు వినిపిస్తూనే ఉన్నాయి. పత్తి, వరి, మిర్చి, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలే లక్ష్యంగా ఈ మాయా లోకం విస్తరిస్తోంది.అధికృత కంపెనీల లేబుళ్లను పోలిన రంగు రంగుల ప్యాకెట్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. రైతు అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని, తక్కువ ధరకు వస్తాయనో లేదా అధిక దిగుబడి ఇస్తాయనో నమ్మించి ఈ నకిలీలను అంటగడుతున్నారు. ఫలితం? పొలంలో గింజ మొలకెత్తదు. ఒకవేళ మొలకెత్తినా, అది రోగాల పాలై మధ్యలోనే మాడిపోతుంది. కొన్ని సందర్భాల్లో పంట అంతా ఏపుగా పెరిగినా, కోత సమయానికి గింజ గూడు కట్టదు. అప్పటికే రైతు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, అప్పుల ఊబిలో మెడ వరకు కూరుకుపోయి ఉంటాడు.

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (NCRB) నివేదికలు వింటే ఒళ్ళు జలధరిస్తుంది. భారతదేశంలో ప్రతి ఏటా సగటున 10,000 మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇందులో అధిక శాతం మందికి పంట నష్టం, తద్వారా పెరిగిన అప్పులే కారణం. వ్యవసాయ నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ నష్టాలకు ప్రధాన కారకాలు నకిలీ విత్తనాలు మరియు నాణ్యత లేని పురుగుమందులే. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 2023-24 ఆర్థిక సంవత్సరంలో నకిలీ విత్తనాల కారణంగా రైతులకు సుమారు ?1,200 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా. ఈ అంకెలు కేవలం కాగితాల మీద ఉన్నవి మాత్రమే, క్షేత్రస్థాయిలో బయటకు రాని కన్నీటి గాథలు మరెన్నో!నెల్లూరు జిల్లా కావలి మండలానికి చెందిన రైతు వెంకట రమణయ్య పరిస్థితి చూస్తే ఎవరికైనా కళ్లు చెమర్చుతాయి. పది ఎకరాల కౌలు భూమిలో పత్తి సాగు చేసేందుకు ఆయన దాదాపు ?80,000 అప్పు చేసి విత్తనాలు కొనుగోలు చేశారు. ఎంతో ఆశతో నాటిన నెల రోజులకే ఆయన కలలు కల్లలయ్యాయి. విత్తనాలు మొలకెత్తకపోవడంతో కంపెనీ ఏజెంట్‌ను నిలదీస్తే పొంతన లేని సమాధానాలు వచ్చాయి. మా పిల్లల భవిష్యత్తు ఈ పంటపైనే ఆధారపడి ఉంది. ఇప్పుడు మళ్ళీ విత్తనాలు వేయడానికి నా దగ్గర చిల్లిగవ్వ లేదు. అప్పు ఇచ్చిన వారు గుమ్మం ముందు నిలబడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు అంటూ రమణయ్య పడుతున్న ఆవేదన ఈ దేశంలోని లక్షలాది మంది రైతుల ప్రతిబింబం.గుంటూరు మిర్చి రైతులు, వరంగల్ పత్తి రైతులు, కరీంనగర్ మొక్కజొన్న రైతులు,ప్రాంతం ఏదైనా కథ మాత్రం ఒక్కటే. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు అర్ధరాత్రి తమ భూములను తక్కువ ధరకు అమ్ముకుని వలస కూలీలుగా మారుతున్న వైనం మన సమాజానికి సిగ్గుచేటు.నకిలీ విత్తన వ్యాపారం అనేది ఒక ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ఒక పకడ్బందీ 'మాఫియా'. కాన్పూర్, సూరత్ వంటి నగరాల్లో ఉండే రహస్య ప్రింటింగ్ ప్రెస్సుల్లో బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లు యథేచ్ఛగా ముద్రించబడతాయి. గడువు ముగిసిన విత్తనాలు లేదా నాణ్యత లేని ధాన్యానికి రంగులు పూసి, ఆకర్షణీయమైన ప్యాకెట్లలో నింపుతారు. స్థానిక డీలర్లు, ఏజెంట్లకు భారీ కమీషన్లు ఆశ చూపి, వారి ద్వారా ఈ విషాన్ని రైతుల పొలాల్లోకి చేరవేస్తారు.ఇక్కడ గమనించాల్సిన మరో అంశం ఏమిటంటే, వ్యవసాయ శాఖలో నెలకొన్న అవినీతి మరియు నిర్లక్ష్యం. సీజన్ ప్రారంభానికి ముందే మార్కెట్లో తనిఖీలు నిర్వహించి, శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపాలి. కానీ, క్షేత్రస్థాయిలో ఈ తనిఖీలు కేవలం మొక్కుబడిగా సాగుతున్నాయి. తనిఖీ అధికారులకు అందాల్సిన 'ముడుపులు' అందితే చాలు, నకిలీ గింజలకు కూడా నాణ్యత సర్టిఫికెట్లు ఇచ్చే దౌర్భాగ్య స్థితి నెలకొంది.మనం వాడుతున్న సీడ్స్ యాక్ట్ 1966 కాలం చెల్లిన చట్టం. అరవై ఏళ్ల క్రితం నాటి ఈ చట్టం నేటి ఆధునిక నేరాలను అడ్డుకోలేదు. ఈ చట్టం కింద గరిష్ట శిక్ష కేవలం ?5,000 జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష మాత్రమే. కోట్ల రూపాయలు గడించే మాఫియాకు ఈ శిక్షలు ఒక లెక్కా? పైగా, కోర్టులో నిందితుడిపై నేరం నిరూపితం కావడానికి ఏళ్ల సమయం పడుతుంది. ఈలోగా ఆధారాలన్నీ మాయమైపోతాయి. 2004లో ప్రభుత్వం తెచ్చిన సవరణ బిల్లు ఇప్పటికీ పార్లమెంటు అటకెక్కి ఉందంటే, మన పాలకులకు రైతుల పట్ల ఉన్న ప్రేమ ఏపాటిదో అర్థమవుతోంది. సర్వేల ప్రకారం 68% మంది రైతులు నకిలీ విత్తనాల పట్ల భయంతో జీవిస్తున్నారు, కానీ వారిలో 75% మందికి ఫిర్యాదు చేసే విధానం గానీ, విత్తనాలు పరీక్షించుకునే సౌకర్యాల గురించి గానీ తెలియదు.

ఈ క్యాన్సర్‌ను నయం చేయాలంటే సర్జరీ తప్పనిసరి. కేవలం మాటలతో కాకుండా, చేతలతో కొన్ని కఠినమైన చర్యలు చేపట్టాలి,కఠిన చట్టం (ౡవవస ౘాౙ 2026) తేవాలి అది నకిలీ విత్తనాలు విక్రయించే వారికి కనీసం 7 నుండి 10 ఏళ్ల జైలు శిక్ష మరియు కోటి రూపాయల వరకు జరిమానా విధించేలా కొత్త చట్టం తీసుకురావాలి.మండల స్థాయి ల్యాబ్స్ ఏర్పాటు జరగాలి ప్రతి మండల కేంద్రంలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలను 48 గంటల్లో పరీక్షించి ఫలితాలు ఇచ్చే ఉచిత పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలి.ముఖ్యమైనది డిజిటల్ ట్రేసబిలిటీ ప్రతి విత్తన ప్యాకెట్‌పై ఒక యూనిక్ ౘ= కోడ్ ఉండాలి. రైతు తన ఫోన్‌తో స్కాన్ చేయగానే ఆ విత్తనం ఎక్కడ తయారైంది, దాని నాణ్యత ఏమిటి అనే వివరాలు కనిపించాలి.తక్షణ పరిహారం అందేలా చూడాలి నకిలీ విత్తనాల వల్ల నష్టం జరిగినట్లు నిర్ధారణ అయితే, 30 రోజుల్లోపు రైతు బ్యాంకు ఖాతాలో నష్టపరిహారం జమ అయ్యేలా చట్టబద్ధమైన గ్యారెంటీ ఉండాలి.ప్రతి జిల్లాకి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు తో జిల్లాలో పోలీస్ మరియు వ్యవసాయ అధికారులతో కూడిన ప్రత్యేక విజిలెన్స్ స్క్వాడ్‌లు నిరంతరం నిఘా ఉంచాలి.

నకిలీ విత్తన వ్యాపారుల వెనుక రాజకీయ అండదండలు ఉన్నాయనేది బహిరంగ రహస్యం. ఎన్నికల సమయంలో పార్టీలకు అందే భారీ విరాళాలు ఈ మాఫియా నుండే వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టం వారిని తాకలేకపోతోంది. రైతును అన్నదాత అని పిలిచి నెత్తిన పెట్టుకునే నాయకులు, అదే అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారు? రాజకీయ ప్రయోజనాల కంటే రైతు క్షేమమే ముఖ్యం అని భావించినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలు ఈ విషయంలో మనకంటే మెరుగ్గా ఉన్నాయి. అక్కడ నకిలీ విత్తన నిరోధానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడం వల్ల గత ఏడాది ఫిర్యాదులు 60% తగ్గాయి. గుజరాత్ బ్లాక్‌చెయిన్ సాంకేతికతను వాడుతోంది. మన రాష్ట్రాలు కూడా ఇలాంటి ఉత్తమ నమూనాలను ఎందుకు అనుసరించకూడదు?రైతు ఏడ్చినప్పుడు ఆకాశం తడవదు కానీ వ్యవస్థ తడవాలి. చట్టం కన్నీళ్లు తుడవాలి.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 మనకు గౌరవంగా జీవించే హక్కును ఇచ్చింది. కానీ నకిలీ విత్తనాలతో నష్టపోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులకు ఆ హక్కు ఎక్కడ ఉంది? ఇది కేవలం పంటలకు సంబంధించిన సమస్య కాదు, ఇది కోట్లాది కుటుంబాల మనుగడకు సంబంధించిన సమస్య. ఇది ఒక మానవ హక్కుల ఉల్లంఘన.ప్రభుత్వమా ఇకనైనా కుంభకర్ణ నిద్ర వదులు! రైతు నవ్వినప్పుడే ఈ దేశం సుభిక్షంగా ఉంటుంది. అన్నదాతకు అండగా నిలబడటం అంటే కేవలం ఉచిత పథకాలు ఇవ్వడం కాదు, అతడి కష్టాన్ని దోచుకునే దొంగల నుంచి రక్షణ కల్పించడం. విత్తనం నుంచి విక్రయం వరకు పారదర్శకత ఉండాలి. నకిలీని అరికట్టాలి, నమ్మకాన్ని కాపాడాలి. రేపటి తరానికి మనం ఇచ్చే గొప్ప బహుమతి పచ్చని పొలాలు కావాలి కానీ, రైతు ఆత్మహత్యల సాక్ష్యాలు కాదు

డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# జగన్ కు తప్పని కుటుంబ పోరు!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పై సొంత కుటుంబ సభ్యులే తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఆయనను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. తన కుమార్తె షర్మిల పిల్లలను కుమారుడు జగన్మోహన్ రెడ్డి అన్యాయం చేస్తున్నారంటూ విజయమ్మ ఆరోపిస్తున్నారు. అన్న అనే పదానికి జగన్ మోహన్ రెడ్డి కళంకం అని షర్మిల తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి తల్లితోపాటు చెల్లెలికి దగ్గరవుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ అది ఎంత మాత్రం నిజం కాదని తాజాగా తేలిపోయింది. విజయమ్మతో పాటు షర్మిల ఇద్దరూ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. మరోవైపు వివేకానంద రెడ్డి కుమార్తె సునీత నుంచి నేరుగా జగన్మోహన్ రెడ్డి పైనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ముప్పేట దాడితో జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా డ్యామేజ్ అవుతున్నారని వైసీపీలో ఒక ప్రచారం తో పాటు భయం ఉంది.

**భారీగా డ్యామేజ్ చేసిన షర్మిల..**

జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయడంలో ఆయన సోదరి షర్మిల సక్సెస్ అయ్యారు. గత ఎన్నికలకు ముందు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్నారు షర్మిల. ఆమె కాంగ్రెస్ పార్టీ బలోపేతం కంటే జగన్మోహన్ రెడ్డి పతనం కోసం ఎక్కువగా పరితపించారు అన్నది బహిరంగ రహస్యం. వివేకానంద రెడ్డి హత్య నుంచి వైసిపి ప్రభుత్వ వైఫల్యాల వరకు ఏకిపారేశారు. అదే సమయంలో వైయస్ విజయమ్మ సైతం షర్మిలను గెలిపించండి అని కడప జిల్లా ప్రజలను కోరారే తప్ప.. మరోసారి తన కుమారుడికి ఛాన్స్ ఇవ్వాలని ఆమె కోరలేదు. తద్వారా తన ఆశీర్వాదం కుమార్తె షర్మిలకు తప్ప కుమారుడు జగన్మోహన్ రెడ్డికి లేదని ఆమె సంకేతాలు పంపారు. పరోక్షంగా మంచి పరిపాలన జగన్ అందించలేకపోయారని ప్రజల్లో అభిప్రాయం వచ్చేలా వ్యవహరించారు. అందుకే ఆ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి భారీ పొలిటికల్ డామేజ్ జరిగింది. దారుణాతి దారుణంగా ఓడిపోయారు ఆంధ్ర ప్రదేశ్లో.

**కలిసిపోతారంటూ వార్తలు..**

అయితే వైయస్ కుటుంబ చరిత్ర మసకబారడంతో.. ఆ కుటుంబ సన్నిహితులు రంగంలోకి దిగి తల్లితో పాటు ఇద్దరు పిల్లలను కలుపుతారని వార్తలు వచ్చాయి. కానీ అదంతా ఉత్త ప్రచారం అని తేలిపోయింది. ఏకంగా విజయమ్మ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వైయస్ కుటుంబ ఆస్తి మొత్తం తన నలుగురు మనవలు, మనవరాలుకు సమానంగా పంచాలని రాజశేఖర్ రెడ్డి నిర్ణయించారని చెప్పుకొచ్చారు. షర్మిల తన పిల్లలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన ఆస్తుల కోసమే అడుగుతున్నారు తప్ప మరొకటి కాదు అన్నారు. తన కుమారుడు షర్మిల పిల్లలకు అన్యాయం చేస్తున్నాడు అంటూ జగన్ పైనే న్యాయస్థానాన్ని ఆశ్రయించారు విజయమ్మ. ఇంకో వైపు జగన్మోహన్ రెడ్డి అన్న అనే పదానికి కలంకం అన్న పెద్ద మాట వాడేశారు షర్మిల. తద్వారా ఆ కుటుంబంలో పరిస్థితి చేయి దాటిపోయింది. మళ్లీ వారి మధ్య సయోధ్య పరిస్థితి కనిపించడం లేదు.

**ముగ్గురు మూడు వైపులా..**

ఒకవైపు షర్మిల, ఇంకోవైపు విజయమ్మ దాడి కొనసాగుతుండగా.. మరోవైపు వివేకానంద రెడ్డి కుమార్తె షర్మిల విరుచుకుపడుతున్నారు సోదరుడు జగన్మోహన్ రెడ్డి పై. ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఆమె మీడియా ముందుకు వచ్చి తన తండ్రి హత్య వెనుక సూత్రధారులను బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. నిందితులను జగన్మోహన్ రెడ్డి కాపాడారని బాహాటంగానే చెబుతున్నారు. అయితే ఇటీవల రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో పరిస్థితులు కుదురుకున్నాయని అంతా భావించారు. కానీ అప్పటికంటే మరింత వివాదాలు పెరిగాయని సంకేతాలు అందుతున్నాయి. 2029 ఎన్నికల్లో కూడా ఆ కుటుంబం ఏకతాటి పైకి రావడం కష్టమేనని తేలిపోతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో??

# సాగుకు ఆసరా రైతు బంధు
## అందని ద్రాక్షగా మారుతున్న అన్నదాతల కష్టాల విముక్తి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆశించిన కోట్లాది మంది రైతులకు రైతు బంధు ఒక వెలుగురేఖలా కనిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ పథకం, పెట్టుబడి సాయం అందిస్తూ దేశానికే దిక్సూచిగా నిలిచింది. కానీ, పథకం అమలులోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా, పొలాల్లో రైతన్నల కన్నీళ్లు మాత్రం ఆగడం లేదు. అప్పుల ఊబి, ప్రకృతి ప్రకోపం, మార్కెట్ మాయాజాలం మధ్య నలిగిపోతున్న రైతుకు కేవలం బంధు వుగా నిలవడం సరిపోతుందా? లేక వ్యవస్థాగత మార్పులు అవసరమా? అనే అంశంపై ప్రత్యేక కథనం.

**రైతు బంధు పథకం: ఆశలు - ఆశయాలు**

2018వ సంవత్సరంలో అప్పటి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రైతు బంధు (వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకం)ను ప్రవేశపెట్టింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు రైతు ఇతరులపై ఆధారపడకూడదనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి ఎకరానికి సీజన్‌కు రూ.5,000 (ఏడాదికి రూ.10,000) చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా ఒక భరోసా కల్పించింది. రబీ, ఖరీఫ్ సీజన్ల కంటే ముందే ఈ సాయం అందడం వల్ల రైతులు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే అవసరం తగ్గుతుందని ప్రభుత్వం భావించింది. సుమారు 60 లక్షల మందికి పైగా రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

**ఆకాశాన్ని తాకుతున్న సాగు ఖర్చులు**

ప్రభుత్వం ఇస్తున్న రూ.10,000 సహాయం అభినందనీయమే అయినా, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో అది ఏనుగు నోట్లో వెలక్కాయ లాంటిదేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లలో వ్యవసాయ ఉత్పాదక ఖర్చులు ఊహించని రీతిలో పెరిగాయి. డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల ధరలు 40% నుండి 60% వరకు పెరిగాయి. నకిలీ మందుల బెడద వల్ల రైతులు రెండు మూడు సార్లు స్ప్రే చేయాల్సి వస్తోంది, ఇది అదనపు భారం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం లేదా ఇతర పనుల వల్ల వ్యవసాయ కూలీల దొరకడం కష్టమైంది. రోజువారీ కూలీ రూ.500 దాటడం, యంత్రాల అద్దెలు పెరగడంతో ఎకరా సాగు ఖర్చు రూ.30,000 నుండి రూ.40,000 వరకు చేరుతోంది. ట్రాక్టర్లతో దున్నడం మొదలుకొని, కోత మిషన్ల వరకు ప్రతిదానికీ డీజిల్ అవసరం. ఇంధన ధరల పెరుగుదల రవాణా మరియు సాగు ఖర్చులను రెట్టింపు చేసింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం కేవలం 20% ఖర్చులను కూడా కవర్ చేయలేకపోతోంది.

**అప్పుల విషవలయం: వీడని బేడీలు**

రైతు బంధు వచ్చిన తర్వాత అప్పులు తగ్గుతాయని ఆశించినా, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. చాలా మంది రైతులకు పాత అప్పుల వడ్డీలకే ఈ సొమ్ము సరిపోతోంది. కమర్షియల్ బ్యాంకులు చిన్న రైతులకు రుణాలు ఇవ్వడానికి ఇప్పటికీ మొండికేస్తున్నాయి. కౌలు రైతులకు అసలు గుర్తింపే లేదు. సకాలంలో బ్యాంకు రుణాలు అందక, అత్యవసరాల కోసం రైతులు మళ్ళీ గ్రామీణ సాహుకార్ల వద్దకు 2 నుండి 5 రూపాయల వడ్డీకి వెళ్లాల్సి వస్తోంది పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో, ఆ ఏడాది అప్పు తీరక అది వచ్చే ఏడాదికి భారంగా మారుతోంది. ఇది ఒక అంతం లేని చక్రంలా కొనసాగుతోంది.

**ప్రకృతి వైపరీత్యాలు: కబళిస్తున్న వాతావరణం**

తెలంగాణ రైతులకు అతివృష్టి లేదా అనావృష్టి నిత్యం సవాలు విసురుతున్నాయి. గడిచిన కొన్నేళ్లుగా అకాల వర్షాలు కోతకు వచ్చిన పంటను చిందరవందర చేస్తున్నాయి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లేదా రాష్ట్ర స్థాయి భీమా పథకాల అమలులో అనేక లోపాలు ఉన్నాయి. పంట నష్టపోయినప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన సక్రమంగా జరగడం లేదు.రైతు బంధు నగదు అందినా, ప్రకృతి విపత్తు వల్ల పంట మొత్తం తుడిచిపెట్టుకుపోతే, ఆ నగదు రైతును ఆదుకోలేదు. నష్టపరిహారం అందే లోపే రైతు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు.

**మార్కెటింగ్ మాయాజాలం: దగా పడుతున్న దాత**

రైతు కష్టపడి పంట పండిస్తే, లాభమంతా దళారుల పాలు అవుతోంది. ప్రభుత్వం కొన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించినా, కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరవరు. తడిసిన ధాన్యం లేదా రంగు మారిన గింజల పేరుతో కోతలు విధిస్తారు.కోల్డ్ స్టోరేజీలు, గోదాములు అందుబాటులో లేకపోవడంతో, రైతులు తమ పంటను తక్కువ ధరకైనా అమ్మేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.మార్కెట్ యార్డుల్లో సిండికేట్లుగా ఏర్పడే వ్యాపారులు ధరలను నియంత్రిస్తున్నారు. రైతుకు అందాల్సిన అసలు లాభం రవాణా మరియు కమిషన్ల రూపంలో కరిగిపోతోంది.

కౌలు రైతుల గోడు: విస్మరించబడిన వర్గం

రైతు బంధు పథకంలో ఉన్న అతిపెద్ద లోపం కౌలు రైతుల ను పరిగణనలోకి తీసుకోకపోవడం. తెలంగాణలో సాగవుతున్న భూమిలో దాదాపు 30% నుండి 40% కౌలు రైతుల చేతుల్లోనే ఉంది.క్షేత్రస్థాయిలో కష్టపడి చెమట చిందించే కౌలు రైతుకు పథకం అందదు. కేవలం పట్టాదారు పాస్ బుక్ ఉన్న యజమానికే నగదు అందుతుంది కౌలు రైతు ఒకవైపు యజమానికి కౌలు చెల్లించాలి, మరోవైపు పూర్తి పెట్టుబడి తనే పెట్టుకోవాలి. నష్టం వస్తే ఆత్మహత్యలకు ఎక్కువగా పాల్పడుతున్నది ఈ వర్గమే కావడం విషాదకరం.

నీటిపారుదల మరియు విద్యుత్ సమస్యలు

మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో నీటి లభ్యత పెరిగిన మాట నిజమే. కానీ, చివరి ఆయకట్టు రైతులకు నీరు అందడంలో ఇంకా సమస్యలు ఉన్నాయి.వర్షాభావం ఉన్న ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడం, కొత్త బోర్లు వేయడానికి చేసే ఖర్చు రైతును దివాళా తీయిస్తోంది. నాణ్యమైన విద్యుత్ సరఫరాలో లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వంటివి రైతుల పాలిట శాపంగా మారాయి. రైతు బంధు నిధులు ఇలాంటి సాంకేతిక సమస్యల వల్ల కలిగే నష్టాన్ని పూడ్చలేవు.

**సాంకేతికతకు ఆమడ దూరంలో సాగు**

నేటికీ మన రైతులు సంప్రదాయ పద్ధతులకే పరిమితం అవుతున్నారు. ఏ నేలలో ఏ పంట పండుతుందో, ఏ ఎరువులు వేయాలో రైతులకు శాస్త్రీయంగా తెలియడం లేదు. ఏఈఓ (ౠాజుూ)లు గ్రామాల సందర్శన తక్కువగా ఉండటంతో, తెగుళ్ల నివారణకు రైతులు దుకాణదారుల సలహాలపై ఆధారపడుతున్నారు. దీనివల్ల అనవసరమైన ఖర్చు పెరగడమే కాకుండా భూమి సారం దెబ్బతింటోంది.

**పరిష్కార మార్గాలు: సమగ్ర వ్యవసాయ విధానం దిశగా**

రైతు బంధు ఒక ఆర్థిక ఊతం మాత్రమే, అది సర్వరోగ నివారిణి కాదు. రైతుల కష్టాలు తీరాలంటే ప్రభుత్వం మరియు సమాజం ఈ క్రింది చర్యలు తీసుకోవాలి.కేవలం మీూ ప్రకటించడం సరిపోదు, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసే చట్టబద్ధమైన హామీ ఉండాలి. సాగు ధృవీకరణ పత్రాల ద్వారా కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం మరియు రుణ సదుపాయం కల్పించాలి.పంటను నేరుగా అమ్మకుండా, వాల్యూ అడిషన్ (ఝశ్రీబవ ౘాుంఔఅశీఅ) చేసే చిన్న తరహా పరిశ్రమలు గ్రామ స్థాయిలో ఉండాలి.వ్యక్తిగత రైతు యూనిట్‌గా పంట భీమా అమలు చేయాలి. నష్టం జరిగిన 15 రోజుల్లోనే పరిహారం అందాలి.సున్నా వడ్డీ రుణాలను పటిష్టంగా అమలు చేసి, రైతులు వడ్డీ వ్యాపారుల చెంతకు చేరకుండా చూడాలి.తెలంగాణ వ్యవసాయం రైతు బంధు తో ఒక అడుగు ముందుకు వేసింది, కానీ గమ్యం ఇంకా చాలా దూరంలో ఉంది. రైతును కేవలం ఓటర్లుగా కాకుండా, దేశపు వెన్నెముకగా గౌరవించినప్పుడే నిజమైన మార్పు వస్తుంది. నగదు సాయంతో పాటు వ్యవస్థాగతమైన సౌకర్యాలు, మార్కెట్ భద్రత, శాస్త్రీయ సాగు పద్ధతులు తోడైనప్పుడే అన్నదాత ఆత్మవిశ్వాసంతో తలెత్తుకు నిలబడతాడు. ప్రభుత్వం తన విధానాలను పునఃసమీక్షించుకుని, క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించినప్పుడే రైతు బంధు పథకానికి అసలైన సార్థకత లభిస్తుంది.

# ఇక్కత్ హస్త కళా సొసైటీని సందర్శించిన జిల్లా కలెక్టర్







## ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

## డిజిటల్ మార్కెటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి...

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**చౌటుప్పల్, మార్చి 20, క్రైమ్ మిర్రర్ :** ఇక్కత్ చేనేత చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తులు ప్రఖ్యాతను మార్కెట్లో ప్రత్యేకమైన బ్రాండ్‌గా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని ఎల్లం బావి గ్రామంలో గల రూర్బన్ ప్రాజెక్ట్ కింద నెలకొల్పిన మహిళా ఇక్కత్ హస్త కళా పరస్పర సహకార సంఘం సొసైటీని కలెక్టర్ సందర్శించారు.వారి సమస్యలు, ఉత్పత్తి విధానం, మార్కెటింగ్ పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న షెడ్ సరిపోవడం లేదని ఇంకో షెడ్ ను ఏర్పాటు చేయాలని, బోర్ మోటార్ సౌకర్యం కల్పించాలని, ఉత్పత్తులను అమ్ముకోవడానికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కార్మికులు కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చేనేత ఉత్పత్తులకు నాణ్యతను పెంచుతూ, ఆధునిక డిజైన్లు, మార్కెటింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా మన జిల్లాలో ఉత్పత్తి అవుతున్న ఇక్కత్ చీరలకు,ఫ్యాబ్రిక్ ఉత్పత్తు లకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకురావచ్చని సూచించారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉత్పత్తులను ఆన్‌లైన్ మార్కెట్లలో కూడా విక్రయించే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఇక్కత్ చీరలు ప్రత్యేకతను కాపాడుతూ, ఒక బ్రాండ్‌గా నిలిపేందుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. పోచంపల్లి, కొయ్యలగూడెం ఇక్కత్ చీరలు, ఫ్యాబ్రిక్ ఉత్పత్తుల కు సంప్రదాయ నైపుణ్యం, ప్రత్యేక డిజైన్లు, నాణ్యతతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినవని ఈ ప్రత్యేకతను మరింత బలోపేతం చేసి ఒక స్థిరమైన బ్రాండ్ ఇమేజ్ను సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధింత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రింటింగ్ చీరలకు , చేనేత చీరలకు గల తేడాలను సాటి చెప్పాలని అన్నారు.డిజిటల్ మార్కెటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇక్కత్ మహిళా సొసైటీ కి వారు కోరినట్లు అదనంగా మరొక షెడ్డుకు, బోర్ మోటార్ గురించి ఎస్టిమేట్స్ సిద్ధం చేసి ప్రతిపాదన లను పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మహిళా సొసైటీ కి హైదరాబాద్ లో శిల్ప రామారం లో ఒక షాప్ ను కేటాయించు టకు కృషి చేస్తానని, సొసైటీ ప్రత్యేక లోగో, లేబుల్ రూపోశీదించు కోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, కొయ్యలగూడెం సర్పంచ్ కైరం కొండ స్వప్న ,ఎల్లం బావి సర్పంచు శ్రీమతి గంజి వనజ ,మహిళా ఇక్కత్ సహకార సంఘము అధ్యక్షురాలు లత, కైరం కొండ అశోక్, కార్యవర్గ సభ్యులు,సంబంధిత అధికారులు, అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, చేనేత శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ బలరాం రెడ్డి , ఎంపీడీఓ సందీప్ కుమార్, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన గుడిపాటి లక్ష్మీ నర్సింహ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ వారితో పాటు చిట్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొండ ఎల్లయ్య గౌడ్, మాజీ వార్డ్ మెంబెర్స్ కాటం వెంకన్న, కొండ వెంకన్న,సుంకనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు లింగస్వామి, లింగయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల నవీన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ టీ టిఫిన్ హోటల్ ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బాకారం రాకేష్ జైశ్రీరామ్ టీ, టిఫిన్ సెంటర్ ను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎంఆర్ ఛానల్ మైపాల్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, చిలువేరు అంజయ్య, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, ఐ ఎన్ టి యు సి నాయకులు జక్కలి శ్రీశైలం యాదవ్, బానోతు కిరణ్, పానుగోతు గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా హాష్ ఆయిల్ ను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఎస్ఓటి పోలీసులు.....




**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** అక్రమంగా హష్ ఆయిల్ను విక్రయిస్తున్న వ్యక్తిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన కథనం ప్రకారం ... కర్నూల్కు చెందిన పరుసముల దినేష్ (28) కైతలాపూర్లో నివాసం ఉంటు మెకానిక్గా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో హష్ ఆయిల్ను విక్రయించడం మొదలుపెట్టాడు. ఈ నెల 19వ తేదీన మద్యాహ్నం 12:35 గంటల సమయంలో మాదాపూర్లోని అయ్యప్ప సొసైటీలో ఓ వ్యక్తికి అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు హుటాహుటీన అక్కడకు చేరుకొని నిందితున్ని అదుపులోకి తీసుకోని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. దీంతో పోలీసులు నిందితున్ని విచారించగా అరకు నుండి హష్ ఆయిల్ను తీసుకువచ్చి అందులో రసాయానాలు కలిపి 10 లీటర్లకు బదులుగా 30 లీటర్లు తయారు చేసి 5 ఎంఎల్ చొప్పున బాక్స్లో పెట్టి హైదరాబాద్లోని పలువురికి రూ. 2 వేల నుండి 3 వేల వరకు విక్రయిస్తున్నాడు. అనంతరం నిందితుడి వద్ద రాయల్ ఎన్ఫీల్డ్ దిచక్ర వాహనం 1, మొబైల్ 1, రూ.4.5 నుండి 5.లక్షల10 వెయ్యిల రూపాయలు విలువైన 1215 గ్రాముల 184 బాక్స్ల హష్ అయిల్ను స్వాధీనం చేసుకొని ఎన్‌ఎపిఎస్ చట్టం ప్రకారం... కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## తహశీల్ కార్యాలయంలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం చూపాలి

### బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అలాగే మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది, కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి,వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి,పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా,భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇచ్చి ఇప్పటికీ అమలు చేయడం లేదు, ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు, నారాయణపురం మండలంలోని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అలాగే వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు వికలాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదు దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తుంది,పేదలకు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోక్యం ఉండకూడదని నిష్పక్షపాతంగా లబ్ధిదారులను గుర్తించి ఇల్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా నివాస ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధ్రువీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగరి రఘు, మండల ప్రధాన కార్యదర్శి, పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్,మండల ఉపాధ్యక్షులు,గుజ్జ ఉపసర్పంచ్ వెలిజాల శీను గోధుమ గడ్డ జంగారెడ్డ,గోధుమగడ్డ లింగారెడ్డి,కొర్రతండ గ్రామ వార్డు సభ్యులు కరెంటోత్,శంకర్ గంజి సునీల్, బొద్దుల సాంబశివరావు చిలివేరు సతీష్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తిరందాసు గోపి ఆశయాలను సాధిస్తాం

### సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

**చౌటుప్పల్, మార్చి 20, క్రైమ్ మిర్రర్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకులు తిరందాసు గోపి తొమ్మిదవ వర్ధంతి శుక్రవారం అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పాల్గొని తిరందాసు గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరందాసు గోపి కార్మికుల, కర్షకుల, హక్కుల సాధనకై పోరాడి సాధించిన కార్మిక నాయకుడని, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, నాయకులు బత్తుల దాసు, బండారు నరసింహ, బత్తుల శ్రీశైలం, బొడ్డు అంజిరెడ్డి, ఆకుల ధర్మయ్య, ఉస్కాగుల రమేష్, చికూరు ఈ దయ, కందగట్ల ఆనంద్, బోయ యాదయ్య, బత్తుల లక్ష్మయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, కలకుంట్ల శివ, కనకయ్య, రాములు, రవి, పాల్గొన్నారు .




## బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం గౌడ సంఘం

### బీఆర్ఎస్ నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్

### రూ.3. 24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12, 511 కోట్ల రూపాయలేనా

### ఇదెనా కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు చెప్పిన సామాజిక న్యాయం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్ల రూపాయలను కేటాయించి బీసీలను తీవ్రమైన అన్యాయానికి గురి చేసిందని గౌడ సంఘం ఖమ్మం జిల్లా బాధ్యులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లను కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీనిచ్చి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి బీసీలను నట్టేట్ట ముంచిందని మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇదెక్కడి సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందన్నారు. బీసీ సబ్ ప్లాన్, బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని బాలకృష్ణ గౌడ్ ఆగ్రహం చేసారు,

# మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

పారిశుద్ధ్య విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదు...

వంద శాతం పన్ను వసూలు చేయాలి...

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి..

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



**చౌటుప్పల్,మార్చి 20, క్రైమ్ మిర్రర్ :** మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. శుక్రవారం అయన ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరు మున్సిపాలిటీ లలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ముఖ్యంగా పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ,ఆస్తి పన్ను, దుకాణాల అద్దె వసూలు, జననం మరణ నమోదు, వేసవిలో నీటి సరఫరా కార్యాచరణ, మురుగు కాలువల శుభ్రత, వీధి కుక్కల నిర్వహణ, పార్కులలో పచ్చదనం నిర్వహణ, వీధిదీపాల నిర్వహణ మార్కెట్ పనులు ఏ స్థాయిలో ఉన్నాయో, ఎల్ . ఆర్.ఎస్,వంటి వాటి పై మున్సిపల్ కమిషనర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.పారిశుధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి వీధి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణ, పారవేతలో సమర్థవంతమైన విధానాలు పాటించాలని తెలిపారు. ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలని, వంద శాతం పన్ను వసూలు చేయాలని,లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్లకు సూచించారు. మున్సిపల్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ జి. వెంకట్రాంరెడ్డి ,ఇతర మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఇరువురు అదృశ్యం





**బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరువురు వ్యక్తులు అదృశ్యమయ్యారు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాలు ప్రకారం గాంధీనగర్ లో నివసించే గుంజాల యాదయ్య, వయస్సు 40 గత నెల 8న రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదని, కుటుంబ సభ్యులు ఈనెల 11న ఫిర్యాదు చేయడం జరిగిందని, మరియు రోమా ఎంక్లేవ్ నివసించే మల్లెపల్లి విష్ణువర్ధన్ రెడ్డి వయసు 52 గత నెల మూడున ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదని కుటుంబ సభ్యులు ఈనెల 7న ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ వ్యక్తికి మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారని ఈ వ్యక్తుల ఆచూకీ తెలిసినవారు మీర్పేట్ పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# యుద్ధం ఎవరిది? నష్టం ఎవరికి?

### అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో ఛిద్రమవుతున్న సామాన్యుల బతుకులు – మధ్యప్రాచ్యంలో మండుతున్న అగ్నిజ్వాలలు

**హైదరాబాద్, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** మధ్యప్రాచ్యం మరోసారి అగ్నిగుండంగా మారుతోంది. క్షిపణుల గర్జనలు, డ్రోన్ల దాడులు, బాంబుల మోతలతో గల్ఫ్ ప్రాంతం దద్దరిల్లుతోంది. ఇరాన్--ఇజ్రాయెల్--అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచాన్ని మరో ప్రమాదకర యుద్ధ అంచున నిలబెట్టాయి. ప్రపంచ రాజకీయాల్లో ఆధిపత్యం కోసం సాగుతున్న ఈ పోరులో అసలు బలి అవుతున్నది మాత్రం అమాయక ప్రజలే. యుద్ధాన్ని ప్రకటించేది పాలకులు... కానీ దాని మూల్యం చెల్లించేది సామాన్యులే. ఒక దేశం గెలిచినా, ఓడినా చివరకు ఓడిపోయేది మాత్రం మానవత్వమే' అన్న చేదు నిజం మరోసారి ప్రపంచానికి తెలిసివస్తుంది.

**సంక్షోభానికి నాంది**

అమెరికా--ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారన్న వార్తలు పశ్చిమాసియాలో చిచ్చు రేపాయి. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని అడ్డుకోవడమే తమ లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించడం, ప్రతిగా ఇరాన్ క్షిపణి దాడులకు దిగడం పరిస్థితిని తీవ్రతరం చేశాయి. తమ అణు కార్యక్రమం

శాంతియుతమైనదని ఇరాన్ వాదిస్తున్నప్పటికీ, అగ్రరాజ్యాల వ్యూహాలు ఆ ప్రాంతాన్ని అనిశ్చితిలోకి



నెట్టాయి.

**విస్తరిస్తున్న యుద్ధ వలయం**

ఈ ఘర్షణ కేవలం రెండు దేశాలకే పరిమితం కాలేదు. లెబనాన్‌లోని హిజ్బొల్లా వంటి మిలీషియా గ్రూపుల ప్రమేయం, బహ్రెయిన్, కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాల్లోని సైనిక స్థావరాలపై దాడులు యుద్ధ వలయాన్ని విస్తరింపజేస్తున్నాయి. పశ్చిమాసియా మొత్తం ఇప్పుడు ఒక 'టైమ్ బాంబ్'పై కూర్చున్న చందంగా మారింది.చితికిపోతున్న సామాన్యుల బతుకులు యుద్ధాలు అధికార కేంద్రాల్లో ప్రారంభమవుతాయి, కానీ వాటి ప్రభావం సామాన్యుల గుడిసెల్లో కనిపిస్తుంది. శరణార్థులుగా ప్రజలు: నిన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న కుటుంబాలు నేడు బంకర్లలో తలదాచుకుంటున్నాయి. శిథిలమైన భవిష్యత్తు: దశాబ్దాల కష్టంతో నిర్మించుకున్న నగరాలు క్షణాల్లో బూడిదవుతున్నాయి. పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలకు బాంబుల భయం మిగులుతోంది , అభం శుభం తెలియని ఎంతో పిల్లలు మంది యుద్ధం బారిన పడి చనిపోవడం ప్రపంచాన్ని కలిచి వేసింది

**ప్రతీకార రాజకీయం:** ఒక దాడికి ప్రతిదాడి అనే 'ప్రతీకార చక్రం' అంతులేని రక్తపాతానికి దారితీస్తోంది. ఆర్థిక వ్యవస్థపై కోలుకోలేని దెబ్బ

మధ్యప్రాచ్యం ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ. చమురు సంక్షోభం :బి ప్రపంచ చమురు సరఫరాలో 20% వాటా ఉన్న 'హార్మూజ్ జలసంధి' వద్ద ఉద్రిక్తతలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు భగ్గుమంటున్నాయి.

**భారత్‌పై ప్రభావం :**

భారత్ తన చమురు అవసరాల్లో 80% పైగా ఈ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. ఇంధన ధరలు పెరిగితే రవాణా భారమై, నిత్యావసరాల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తాయి.

**శాంతి మార్గమే ఏకైక పరిష్కారం**

చరిత్ర చెబుతున్న పాఠం ఒక్కటే---యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కావు. తుపాకీ గొట్టం ద్వారా శాంతిని సాధించడం అసాధ్యం. యుద్ధాలు దేశాల సరిహద్దులను మార్చవచ్చు కానీ, కోల్పోయిన ప్రాణాలను తిరిగి ఇవ్వలేవు. అగ్రరాజ్యాలు తమ వ్యూహాత్మక ప్రయోజనాలను పక్కన పెట్టి, దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అంతర్జాతీయ సమాజం తక్షణమే జోక్యం చేసుకోకపోతే, ఈ అగ్నిజ్వాలలు ప్రపంచశాంతినే దహించివేస్తాయి.

**జి. అజయ్ కుమార్**

# ఖమ్మం జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### ఎంపిజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్



**ఖమ్మం )క్రైమ్ మిర్రర్ బ్యూరో):** పవిత్ర రంజాన్ పండుగ శుభ సందర్భంగా ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ జిల్లా ప్రజలందరికీ పండుగ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం క్యాలెండర్ లోని తొమ్మిదవ నెల అయిన రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం అని అన్నారు. పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే అవతరించింది అని తెలిపారు. పవిత్ర ఖురాన్ మానవులందరికీ మార్గదర్శకం కాబట్టి ముస్లింలు అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలను చేపడతారని అన్నారు. ఈ విధంగా ఎంతో పవిత్రమైన ఈ రంజాన్ పండుగ సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం తో కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యులను చేయాలని సృష్టికర్తను కోరుకుంటున్నట్లు తెలిపారు.



### సకల జనులను సంపూర్ణంగా ముంచిన బడ్జెట్: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ సకల జనులను సంపూర్ణంగా ముంచిన బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అంకెలతో గారడీ నిధులు నిల్ మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు ఊసే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రానికి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల ఊసే లేదు, తెలంగాణ ప్రజలను పూర్తిగా దగా చేశారు.ఇప్పటికైనా ప్రజలు కండ్లు తెరిస్తే తప్ప మన పోరాటంలో ద్వారానే హక్కులను సాధించుకుందాం.

# ఫీడర్ ఛానల్ కాల్వకట్టకు మరమ్మత్తులు చేయించిన గ్రామ సర్పంచ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామ శివారు ప్రాంతం వద్ద వీర్ల చెరువులోకి రాయిపల్లి అనకట్ట కత్వ నుండి ఫీడర్ ఛానల్ ద్వారా కాళేశ్వరం జలాలు వదలడం వల్ల వరద ఎక్కువ వచ్చి చాలా రోజుల క్రితం కాల్వ కట్ట తెగిపోవడం జరిగింది. దీనిని ఎవరు పట్టించుకోక పోవటం వల్ల సమీప రైతులు మరియు ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని అందుకున్న ఆత్మకూరు(ఎం)సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఆదేశానుసారం జెసిబి సహాయంతో మరమ్మత్తులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,రాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పంజాల వెంకటేష్ గౌడ్,పైల్ల ప్రశాంత్,రైతులు కొల్లు నాగిరెడ్డి,జిల్లాల మల్లారెడ్డి, నర్సయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



### అపర భగీరతుడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం బిక్కేరు వాగు ద్వారా వీర్ల చెరువులోకి ప్రవేశిస్తున్న తపాసుపల్లి రిజర్వాయర్ గోదావరి నీళ్లకు స్వాగతం పలుకుతూ వేసవి ఎండలు సమీపిస్తున్న నేపథ్యంలో అపర భగీరతుడు ఆలేరు అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమం కు పెద్ద పీట వేస్తూ గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం కూడా మండు టెండలలో కూడా ఆయకట్టు అన్నదాతలలో ఆనందం చూసేందుకు తపాసుపల్లి రిజెర్వాయర్ నీళ్లను విడుదల చేయడం వారి పాలనదర్శకతకు మండల రైతులు ప్రజల తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,మాజీ ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దిగోజు నర్సింహా చారి,బీర్ల ఫౌండేషన్ ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మండల మత్స్య కార్మిక శాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, దేవాలయ చైర్మన్ గుండేగాని అయిలయ్య,మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, స్థానిక వార్డు మెంబర్లు,యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యూఐ నాయకులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.




## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి బీజేపీ అండ

పాలకుల కన్ను.. జర్నలిస్టుల స్థలాలపైనేనా?

సొంతింటి కోసం కలం యోధుల పోరు..

కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీజేపీ డిమాండ్

ఆ హామీలు ఏమయ్యాయి పొంగులేటి? జర్నలిస్టుల దీక్షా శిబిరంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూటి ప్రశ్న




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విలేకరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. శుక్రవారం ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని, స్థానిక మంత్రుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గద్దెనెక్కాక ఏ వర్గాన్నీ దగా చేయకుండా వదిలిపెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విలేకరులను మోసం చేయడం పాలకుల పతనానికి నాంది అని వారు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల తీరుపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, తన సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించి ఇస్తానని గొప్పలు చెప్పిన మంత్రి పొంగులేటి.. ఇప్పుడు ఆ మాటలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని నిలదీశారు. ఎస్సార్ గార్డెన్స్ (ఫంక్షన్ హాల్) వెనుక జర్నలిస్టుల కోసం గతంలో కేటాయించిన భూమిపై కొందరు పెద్దల కన్ను పడిందని, దాన్ని కబ్జా చేసే ఉద్దేశంతోనే పంపిణీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఈ వ్యవహారంలో తనను లాగొద్దంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాటవేత ధోరణి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అవినీతి, భూకబ్జాలతో వేల కోట్లు వెనకేసుకుంటున్న నాయకులు, సమాజం కోసం పనిచేసే విలేకరుల సొంతింటి కలను నెరవేర్చడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విలేకరుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, మంద సరస్వతి, మారుతినేని వీరభద్ర ప్రసాద్,గడిలా నరేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి 40 శాతం నిధులు కేటాయింపు లేని బడ్జెట్

పింఛన్ల పెంపు ఊరసేలేని బడ్జెట్

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు అదనపు నిధులు లేవు

కొత్త రేషన్ కార్డు దారులకు నిధుల కేటాయింపు లేదు



**భువనగిరి, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆర్భాటంగా ప్రవేశపెట్టిన 3, 24, 234 కోట్ల బడ్జెట్లో గ్రామీణ ఉపాధి పనులు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం నిధుల కేటాయింపు , పింఛన్ల పెంపు గురించి ఒక్క మాట మాట్లాడకపోవడం గ్రామీణ వ్యవసాయ కార్మికులను నిలువునా మోసం చేయడమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ అభిప్రాయపడ్డారు. పెండింగ్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం , కొత్తగా ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్క పైసా కూడా ఈ బడ్జెట్ లో చూపులేదని అన్నారు. ఈ బడ్జెట్ లో నైనా 6 గ్యారంటీల అమలు కోసం నిధులు కేటాయిస్తారేమో అనుకుంటే నిరాశే మిగిలిందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12000 చొప్పున ఇస్తామని వాగ్దానం చేసి కేవలం 6000 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని, కౌలు రైతులకు ఇస్తామన్న రూ 15000, ప్రతి మహిళకు రూ 25000లు, పెండ్లికి తులం బంగారం గురించి మాట మాత్రం కూడా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడలేదని తెలిపారు. రేషన్ కార్డులు 15 లక్షలు ఇచ్చామని పాత కార్డులలో 19 లక్షలకు పైగా పేర్లను యాడ్ చేశామని చెప్పిన ప్రభుత్వం గతంలో కేటాయించిన 3000 కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపించారు కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డులకు అదనపు నిధులను కేటాయించకపోవడం లబ్ధిదారులను మోసం చేయడమేనని అన్నారు. భూ నిర్వాసితులను ఆదుకోవడం, పునరావాస ప్యాకేజీ గురించి ప్రస్తావించకపోవడం ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు. ఇది పూర్తిగా గ్రామీణ ప్రాంత పేదలను విస్మరించిన బడ్జెటని ఆవేదన వెలిబుచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు కార్యక్రమం



**మందమర్రి టౌన్ మార్చి 20 క్రైమ్ మిర్రర్:** ప్రజా ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే ఆకాంక్షతో తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకారం రమేష్ ల ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని 19వ వార్డులో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని కరపత్రాలు పంచి రెండు రోజుల్లో వివరాలు అందచేయాలని అన్నారు.ఈ కార్యక్రమం పట్టణంలోని 24 వార్డుల్లో కొనసాగుతుందని తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు అందని వారి కోసం ప్రత్యేకంగా మంత్రి తో మాట్లాడి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది అని వారు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ పుల్లూరి లక్ష్మణ్, మంకు రమేష్, ఏటూరి సత్యనారాయణ, నెరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, బత్తుల రమేష్, హాఫీజ్, జమీల్, పైడిమల్ల నర్సింగ్, మంద తిరుమల్, ఎర్ర రాజు, సంగి సదానందం, గుంట శ్రీశైలం, మాయ తిరుపతి, సుకూర్, దుర్గం ప్రభాకర్, రాకం సంతోష్, ముదారపు శేఖర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, ఏడుకోల పవన్, కనకం రాజు, అంకం రాజ్ కుమార్, కత్తి రమేష్, జంగపెల్లి రాజేష్, తాడవేణి కనకయ్య, డాక్టర్ లింగన్న, జక్కుల తిరుపతి, బొంగోని కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



# పక్షవాతం బాధితునికి అండగా నిలిచిన మోత్కూర్ మున్సిపల్ చైర్పర్సన్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ 6వ వార్డ్ అరేగూడెంలో సామల రామస్వామి రెడ్డి గత 7 సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతూ మంచానికి పరిమితం కావడంతో బాధను చూడలేక వీల్ చైర్ వారికీ సహాయం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి,వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, యువకులు,పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మసీదులో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాసం (రోజా)ఉంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఆత్మకూరు(ఎం)గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ మాజీ జడ్పీటీసీ ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,కోరె బిక్షపతి,నాతి రాజు గౌడ్,ఎండి అజీమ్,రంగ సత్యనారాయణ గౌడ్,వార్డు మెంబర్ సోములు, బొబ్బలి ఇంద్రారెడ్డి,బబ్బూరి శివలింగం,లోడి శంకర్ గౌడ్, ఎలిమినేటి ఎలేందర్,పైళ్ల ప్రశాంత్,మాద సత్తయ్య గౌడ్, లోడి మధు గౌడ్,కదిరే నవీన్, బీసు శ్రీహరి,షానూర్,కాజా, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి దశ దిశ చూపలేని తెలంగాణ బడ్జెట్

## రాజేంద్రనగర్ టిపియూఎస్ అధ్యక్షులు బాలకృష్ణ మాదగొని



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ బడ్జెట్ విద్యా రంగానికి దశ దిశ చూపలేదని రాజేంద్రనగర్ టిపియూఎస్ అధ్యక్షులు బాలకృష్ణ మాదగొని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి సరిపోవు బడ్జెట్ నిధులు కేటాయించలేదన్నారు. విస్మరించబడ్డ విద్యారంగం ఉద్యోగ, ఉపాధ్యాయులు అన్నారు. పెండింగ్ బిల్లులు, పీఆర్సీ ప్రస్తావన లేకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద ఉచిత వైద్యం స్వాగతించాల్సిన అంశమైన నిర్దిష్ట నిధులు సరిపోవన్నారు. ఉచిత పథకాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యారంగానికి సరైన కేటాయింపులు లేవన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.3,24,234 కోట్ల బడ్జెట్లో విద్య, మానవ వనరులకు కేటాయించిందన్నారు. 26,674 కోట్లు మాత్రమే ఇది మొత్తం బడ్జెట్లో 8.2 శాతం మేనన్నారు. ఉదయం అల్పామారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచిదే అయినా గత సంవత్సరం కంటే రూ.3566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికి పెంచిన మొత్తం బ్రేక్ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు విటన్నిటి కోసం సరిపోకపోవచ్చునన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన పట్టించుకోలేదన్నారు. గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారన్నారు. విద్యకు 15% కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదన్నారు. అసలు పీఆర్సీ, డీఏ పెండింగ్ బిల్స్ పై శ్రద్ధ లేకపోవడం దారుణంన్నారు. ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18% కేటాయించాలని టిపియుయస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నా అవి దారి మళ్లకుండ చూడాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలన్నారు. ఆ నిధులకు మరికొన్ని జోడించాలన్నారు తెలంగాణ పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ పెండింగ్ బిల్స్, డీఏలు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైందన్నారు. ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం దారుణంన్నారు.

# మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగని ఆహ్వానించిన నవభారత్ యూత్ కమిటీ

ఏప్రిల్ 5 న రాజాపేటలో....



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండల కేంద్రంలో నవభారత్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో పీడిత వర్గాల జీవితాలలో వెలుగులు నింపడానికి తమ జీవితాలు దారపోసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే మరియు డా,,బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగని నవభారత్ యూత్ కమిటీ సభ్యులు స్థానిక రాజాపేట మండల కేంద్రం సర్పంచ్ కోయ మధు ఆధ్వర్యంలో హైదరాబాద్ లో కలసి శాలువతో సన్మానించి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాజాపేట మండల అధ్యక్షులు రాంగోళ్ళ శ్రీనివాస్ మాదిగ,వార్డు మెంబర్ దేశపాండ ప్రసాద్,మాదిగ కుల పెద్ద మనిషి పెద్దోళ్ల రవి మాదిగ,నవభారత్ యూత్ కమిటీ అధ్యక్షులు సిరిపంగ కుమార్ మాదిగ,విగ్రహా నిర్మాణ కమిటీ సభ్యులు కోయ కనకయ్య మాదిగ, సగ్గు ఆంజనేయులు మాదిగ, కోయ బాలరాజు మాదిగ, కోయ జాన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పరిధిలోని తిమ్మాపురం రోడ్డు దగ్గర పార్కింగ్ చేసిన వున్న ట్రాక్టరు బ్యాటరీ చోరీ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ వాసి అయిన నాగం శంకర్ రెడ్డి, తన ట్రాక్టరు ఇంటి పక్కన పార్కింగ్ చేశాడు.ఎవరో గుర్తు తెల్వని దొంగలు,రాత్రి సమయంలో వైర్లు కట్ చేసి బ్యాటరీని దొంగిలించడం జరిగింది.



# పైసా పైసా కూడబెట్టుకోని తీసుకున్న ఇళ్లను కూల్చే హక్కు ప్రభుత్వానికి లేదు




## మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులు ఆగ్రహం

### అపార్ట్‌మెంట్ ముందు శాంతియుత నిరసన దీక్ష

**గండిపేట(క్రైం మిర్రర్):** పైసాపైసా కూడబెట్టుకోని ఇళ్లను నిర్మించుకుంటే వాటిని కూలగొట్టేందుకు ప్రభుత్వం పూనుకోవడం హేయమైన చర్య అని దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం నివాసితులు శాంతియుత నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వం తమను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తుందన్నారు. గతంలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మిస్తామని అపార్ట్‌మెంట్ వాసులందరికి నోటీసులు ఇచ్చారన్నారు. తామంతా ప్రశ్నించే సరికి బఫర్ జోన్‌లో ఉంది అందుకే నోటీసులు ఇచ్చామని ఏవేవో కొత్త కొత్త కథలు అల్లుతున్నారన్నారు. ఎలాగైనా స్థలాను కాజేయాలని ప్రయత్నిస్తున్నరన్నారు. తాము రూపాయి రూపాయి కూడ పెట్టుకోని ఇల్లు కట్టుకున్నామని దీనిని వదిలే ప్రసక్తే లేదని వెల్లడించారు. తమ ఇళ్లకు సీఎం రేవంత్‌రెడ్డి జీరో వ్యాల్యూ ఎలా చేస్తారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మించేందుకు గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకే పేద ప్రజల ఇళ్లను కూల్చడం సరికాదన్నారు. దీనిని తాము ఎలాంటి వ్యతిరేకం కాదని తమ ఇళ్లను మాత్రం కూల్చివేయవద్దు అని కోరారు. తమ ఇళ్లను కూలగొడతామంటే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ ఉంటున్న తమ ఇళ్లతో తమకు ఎంతో అనుబంధం పెంచుకున్నామన్నారు. ఇప్పుడు కూలగొడతామంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడికి వచ్చి తమతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఏవేవో మాటలు చెబుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారన్నారు. తమ ఇళ్లను కాపాడుకునేందుకు ప్రాణత్యాగాలకు సైతం సిద్ధంగా ఉంటామన్నారు. బుల్డోజర్లు వస్తే వాటిని అడ్డుకుంటామన్నారు. వాటి ముందు పడుకోని తమ ఇళ్లను కాపాడుకుంటామన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు ధైర్యం ఉంటే తమపై నుంచి బుల్డోజర్లను తీసుకోనిపోయి తమ ప్రాణాలను తీసి నిర్మాణాలు కూల్చుకోవాలన్నారు.

# కరువు తీర్చే కాళేశ్వర గంగ

### యాదాద్రి భువనగిరికి చేరిన కాళేశ్వరం జలాలు




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** కాళేశ్వరం జలాలు సుమారు 400 కిలోమీటర్ల పైగా ప్రయాణించి యాదాద్రి భువనగిరి జిల్లాను ముద్దాడిన కాళేశ్వరం జలాలు. తొలిసారిగా బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు విడుదలైన నీళ్లతో చెరువులన్నీ కళకళలాడుతున్నాయి.తెలంగాణ నేల గొంతు తడిపిన దార్శనికుడు,అపర భగీరథుడు కేసీఆర్ అకుంఠిత దీక్షకు,ఆయన శ్రమకు దక్కిన ప్రతిఫలమే ఈ కాళేశ్వరం జలాలతో నిండిన చెరువుల దృశ్యాలు.ఆయన విజన్ వల్లే నేడు తెలంగాణ సస్యశ్యామలమైందని ఆలేరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి రాజు గౌడ్ అంటున్నారు.



# కిస్మత్‌పూర్ డివిజన్ మంచినీటి సమస్యను పరిష్కరించాలి

### జలమండలి మేనేజర్‌కు సమస్యల వినతి

### పరిష్కరించకపోతే ఆందోళన చేస్తాం

### హెచ్చరించిన మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల నీటి కష్టాలను వెంటనే పరిష్కరించకపోతే కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్ హెచ్చరించారు. రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్‌పూర్ డివిజన్‌లో నెలకొన్న మంచినీటి సమస్యలపై శుక్రవారం జలమండలి మేనేజర్ నరేష్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభంలోనే ప్రజలు మంచినీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమస్యపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదన్నారు. చాలిచాలనీ నీటిని సరఫరా చేయడం వల్ల ప్రజలకే అవి ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. దీని కారణంగా ప్రతి రోజు కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో మహిళలతో కలిసి వచ్చి కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పక్షులను కాపాడితేనే పర్యావరణ రక్షణ

### 'ప్రకృతి మిత్ర' ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

### అలరించిన పిచ్చుకల గూళ్లు,మట్టి పాత్రల ప్రదర్శన

### వేసవిలో నీరు,ఆహారం అందించి కాపాడాలి: పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్



**మంచిర్యాల, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** మనుషుల జీవనశైలిలో వచ్చిన మార్పుల వల్ల అంతరించిపోతున్న పిచ్చుకలను కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ అన్నారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంచిర్యాల కలెక్టరేట్ రోడ్డులో 'ప్రకృతి మిత్ర' ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెదురు, కర్ర, గడ్డి, మట్టితో తయారు చేసిన పిచ్చుకల గూళ్లు, మట్టి పాత్రలు, పక్షుల ఆహారమైన జొన్న గొలుసులు, ధాన్యాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా యోగేశ్వర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు పర్యావరణానికి హాని కలగని రీతిలో జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఎండాకాలంలో పక్షుల సంరక్షణ కోసం ఇంటి గోడలపై మట్టి పాత్రల్లో నీళ్లు, గింజలు ఏర్పాటు చేయాలని కోరారు. పక్షులను కాపాడితే ప్రకృతిని కాపాడినట్లేనని, ఒక చెట్టు నాటితే అనేక పక్షులకు ఇల్లు కట్టినట్లేనని పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన 11వ డివిజన్ కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ పిచ్చుకలు హానికారక క్రిమి కీటకాలను తింటూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతాయన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ.. వేసవిలో పక్షుల దాహం తీర్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం ఇటీవల ఎన్నికైన కార్పొరేటర్ హరికృష్ణను ప్రకృతి మిత్ర బృందం శాలువాతో సన్మానించి, మొక్కను అందజేసింది.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఏఓ పొన్న మల్లయ్య, న్యాయవాద దంపతులు అలేఖ్య-నటేశ్వర్, పశు వైద్యాధికారి డా. శంకర్ లింగం, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, జెవివి జిల్లా కార్యదర్శి కిష్టయ్య, సినీ గేయ రచయిత అక్కల చంద్రమౌళి, సంస్థ సభ్యులు మహేందర్, వంశీ, స్వర్ణ, శోభ, సునీత, రాధ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ వద్ద కాలనీవాసుల సమస్యను పరిష్కరించిన సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో శుక్రవారం రోజున బస్టాండ్ వద్ద కాలనీలో గత కొన్ని రోజులుగా ఓవర్ లోడుతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు.సమస్యను తెలుసుకున్న సర్పంచ్ ఎమ్మటే చొరవతీసుకొని పైఅధికారులతో మాట్లాడి 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ తెప్పించి పిట్ చేయించి ప్రారంబించన సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు మరియు ఉప సర్పంచ్ బత్తిని నరేష్ లు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ వై వెంకటేశం,మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరములు, మిర్యాల బీరయ్య,దాసరి గిరిబాబు,ఆకుల ప్రభాకర్,ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గజ్జెలీ మధు,ఎగ్గిరి లింగయ్య,గజ్జెల్లి నాగబాబు, పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా

### జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ తన వంతు సహకారాలు అందిస్తానని కూకట్ పల్లి జనసేన పార్టీ అధ్యక్షులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్, గాయత్రీ నగర్ లో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్, ప్రెసిడెంట్ కాయితి యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కల్వల ఏడుకొండలు, జనసేన నాయకులు పవన్ నాయుడు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి అమ్మవారి దర్శనానంతరం ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రాంగణం లోని ఫ్లోరింగ్ కీ అవసరమైన గ్రానైట్ ఇస్తానాని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ వారు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే నా బలం దేవాలయ అభివృద్ధి నా బాధ్యత అని మమ్మారెడ్డి ప్రేమ కుమార్ స్పష్టం చేశారు. భక్తుల సహకారంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆత్మారి మోహన్, పాదం సూర్య, జయమ్మ శ్రీను, గణేశుల నాగేశ్వరరావు, జెల్లా రవి, సూర్యనారాయణ, లలిత, మాత గ్రూప్ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు మంచి సమాజానికి తొలి మెట్టు

### యూత్ బ్రిగేడ్ అధ్యక్షులు మేకల బాలు యాదవ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు ఓపెన్ అయ్యాయి.తలిదండ్రులు పిల్లల విద్య భవిష్యత్తుకు బాగుంటుంది.ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేస్తారు. తరగతి గదులు, ఆటస్థలం, లైబ్రరీ మరియు ప్రయోగశాలలు పాఠశాలలో ముఖ్యమైన భాగాలు. పాఠశాలలు ప్రాథమిక, ఉన్నత, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రకాలుగా విభజించబడ్డాయి. సమగ్ర అభివృద్ధికి మరియు భవిష్యత్తు ప్రయోజకాల కోసం పాఠశాల విద్య చాలా ముఖ్యం.పాఠశాల గురించి ముఖ్యమైన నిర్మాణం,వసతులు పాఠశాలల్లో తరగతి గదులు, ప్రయోగశాలలు కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, మరియు ఆటస్థలాలు ఉంటాయి. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు మరియు ఇతర కృత్యాలు ఇక్కడ జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలలు.ప్రతి సంవత్సరం వార్షికోత్సవాలు, ఆటల పోటీలు వంటివి నిర్వహించబడతాయి. తెలంగాణలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా మార్చేందుకు, బ్రిటన్ నుండి 13 ప్రముఖ ప్రైవేట్ పాఠశాలలు తమ శాఖలను స్థాపించడానికి ఆసక్తి చూపుతున్నాయి.పాఠశాలల విద్యాభివృద్ధి అనేది మనందరి సామాజిక బాధ్యత, మరియు దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ చదువుకోవడం చాలా ముఖ్యమైన అవసరం. చదువే అన్ని రకాల జీవన విధానానికి అనుగుణంగా నడవడికను నేర్పిస్తుందీ. ప్రతి ఒక్కరూ చదువుకోవడం జీవితంలో చాలా ముఖ్యమైనది అని యూత్ బ్రిగేడ్ అధ్యక్షులు మేకల బాలు యాదవ్ అన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు

### సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం, డిప్లమా, ఐటీఐ విద్యార్థులకు ప్రతినెల రూ.2000 స్కాలర్షిప్ ప్రకటించడం వంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.26,674 కోట్లు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రముఖ విద్యాసంస్థ అయిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించడం, విద్యా మౌలిక వసతుల మెరుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు. యువత అభివృద్ధి కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి రూ.6000 కోట్లు కేటాయించడం యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా కీలక అడుగని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని, ఇలాంటి ప్రజా హిత నిర్ణయాలు కొనసాగించాలని ఆయన కోరారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థుల అవసరాలను తీర్చే స్థాయిలో బడ్జెట్ లేదు

## పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

## జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న పరిశోధనలు పట్టించుకోవడం లేదు

## జేఏసీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యకారులు ఎరవెల్లి జగన్

**కూకట్ పల్లి, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 బడ్జెట్లో విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ, విద్యార్థుల అవసరాలను పూర్తిగా తీర్చే స్థాయిలో లేదని బడ్జెట్ పైన తెలంగాణ రాష్ట్ర ఉద్యకారుడు, జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ముందుగానే ప్రకటించింది కానీ విద్యార్థుల కోసం స్కిల్ డెవలప్మెంట్, కొత్త కోర్సులు, టెక్నాలజీ ఆధారిత బోధన ( ఏఐ ట్యూటర్లు వంటి) ప్రవేశపెట్టే దిశగా చర్యలు కనిపిస్తున్నాయి. అయితే, గత బడ్జెట్లలో విద్యకు కేటాయించిన నిధులు మొత్తం బడ్జెట్లో కేవలం 7--9% మధ్య మాత్రమే ఉండటం గమనార్హం. కనీసం 18% వరకు పెంచాలని అన్నారు. ఇక విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అంశాల్లో ఆలస్యం ఇంకా పెద్ద సమస్యగానే ఉందని వాపోయారు. మొత్తం మీద, ఈ బడ్జెట్ విద్యార్థులకు కొన్ని అవకాశాలు కల్పించినప్పటికీ, దీర్ఘకాలిక అభివృద్ధి కోసం మరింత బలమైన పెట్టుబడులు అవసరమని తెలియజేసారు.



ఆలోకేషన్ సరిపోదు --- ఇదే పెద్ద సమస్య. తెలంగాణ ఎడ్యుకేషన్కు ది7--9% మాత్రమే ఇస్తోంది. ఇతర రాష్ట్రాలు 15--20% ఇస్తున్నాయి.బీహార్ ది21%, తెలంగాణ ది9% ప్రాధాన్యం" అంటున్నారు కానీ డబ్బు మాత్రం తక్కువ.అదేవిదంగా స్కీమ్స్ ఉన్నాయి కానీ ఎగ్జిక్యూషన్ బలహీనంగా ఉంది. స్కాలర్షిప్లు ఆలస్యం,ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్, బడ్జెట్లో అనౌన్స్ ? గ్రౌండ్లో డిలే, అదేవిదంగా కొత్త ఐడియాస్ ఉన్నాయి. కానీ కోర్ ప్రాబ్లమ్స్, అన్ టచుడ్, ఆల్ ట్యూటర్స్ ,

**టీచర్ షార్టెజ్ ఉంది. కాలేజీల్లో ఫాకల్టీ లేదు.**

అదేవిదంగా యూనివర్సిటీలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది, ఖాళీలు ప్రొపెసర్ల భర్తీకి శూన్యం, పరిశోధనల ఊసే లేదు. ఉస్మానియా యూనివర్సిటీ వెయ్యి కోట్లు స్వాగత్తిస్తాం కానీ జేఎన్టీయూహెచ్ అనుబంధ కళాశాల సంగతి ఏంటి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏకైక టెక్నాలజీ యూనివర్సిటీ యూనివర్సిటీ ఆఫిలేటెడ్ ప్రయివేట్ కాలేజీలు రాష్ట్ర మొత్తం ఉన్నాయి, లక్షలో విద్యార్థులు ఉన్నారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కి మీరు కేటాయించిన బడ్జెట్ ఎంత అని ప్రశ్నించారు. రియంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉండటం వల్ల ఎస్సి, ఎస్టీ, బీసీ, వెనుకబడిన ఓబీసీ విద్యార్థులు విద్యకు దూరం ఆయె అవకాశం ఉందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బేషరుతుగా ఈ బడ్జెట్ లోనే యూనివర్సిటీల సంక్షేమం, సమస్యలపై ఎక్కువ నిధులు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఎరవెల్లి జగన్ ను కోరారు.



## ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కంచి మహేందర్

**బాలానగర్, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన నివాసంలో సాదరంగా నిర్వహించిన వేడుకలు ఆప్యాయతతో నిండాయి. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ పాల్గొని ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెపల్లి రాజేశ్వర్ రావు కూడా పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బాలేష్, అశోక్, శివ, రాధ్య శ్యామ్, వినేత్, డా. కంచి ప్రశాంత్, గోపాల్, సంతు తదితరులు హాజరై ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యతను ప్రతిబింబిస్తూ స్నేహసమ్మేళనంగా నిలిచింది.

## సీఐ వెంకట సుబ్బారావు కి తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిసి షాలవా తో సన్మానం చేసి మిఠాయిలు తినిపించి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్, దీక్షిత, శ్రీను బాబు, క్రైమ్ ఎస్ఐ రవీందర్ రెడ్డి ని కలిసి సన్మానం చేసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి పోలీసు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుతూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్ పురుషోత్తం, సూర్యనారాయణ, నాని, శ్రీధర్ రావు, తదితరులు పాల్గొని పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా వివేకానంద నగర్ డివిజన్ ప్రజలకు, కాలనీవాసులకు, నాయకులకు, అధికారులకు, ముఖ్యంగా పత్రిక సోదరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కిందికుంట పార్క్లో ఘనంగా ఉగాది వేడుకలు

### తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావుకు సన్మానం

**కూకట్ పల్లి, మార్చి 20 (క్రైమ్ మిర్రర్) :** తెలుగు నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ' నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్లో కిందికుంట పార్క్లో తెలుగు భాషా ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పంచాంగ శ్రవణం స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. హైదర్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావు కి ఈ కార్యక్రమంలో ఘన సన్మానం జరిగింది. డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని, ప్రజలకు అందించిన సేవలను గుర్తించి, స్థానిక నివాసితులు, నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తన పదవీ కాలంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, పార్కుల అభివృద్ధి, పారిశుధ్య పనులపై నార్నే శ్రీనివాస రావు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రతినిధులు, తెలుగు భాషా అభిమానులు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



## మోటకొండూరు మండల కేంద్రంలోని 950 సర్వే నెంబర్లో గల ఇళ్లపై అపోహలు సృష్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఏ రోజు మండల కేంద్రం గురించి గాని మండలం గురించి గానీ పట్టించుకోక మండల కేంద్రంలోని 950 సర్వే నెంబర్ లో గల ఇళ్లపై హైడ్రా ప్రయోగిస్తారని అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల మధ్య లేనిపోని అపోహలు సృష్టిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు.సాక్షాత్తు అసెంబ్లీలోనే మన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రొహిబిషన్ గురించి ప్రస్తావించి గ్రామ కంఠంలో ఇల్లు నిర్మించికున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మరియు స్థానిక (ఆర్డీఓ)ప్రభుత్వ అధికారులు కూడా ఇట్టి ప్రొబిషన్ విషయమై ఎటువంటి అపోహలు చెందవద్దని ప్రజలకు వివరణ కూడా ఇవ్వడం జరిగింది.ఈ మధ్యకాలంలో మాల్గడ్డ చౌరస్తా నందు భూముల విలువలు మరియు ప్లాట్ల విలువలు విపరీతంగా పెరిగినందున జీర్ణించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేసి 950 సర్వే నెంబర్లు గల ఇండ్లను కూలగొడతారని అసత్య ప్రచారాలు చేసి ప్రజల మధ్య అపోహలు సృష్టించి ప్లాట్ల మార్కెట్ విలువను రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారు.ఈమధ్య జరిగిన స్థానిక ఎలక్షన్లలో మండలంలోని మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని అభివృద్ధిలో ముందుకు దూసుకపోతున్న మండలాన్ని చూసి తట్టుకోలేక పట్టుమని పదిమంది లేని బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొంత మోహన్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నెమ్మాని సుబ్రహ్మణ్యం,జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం,పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పేరబోయిన కార్తీక్,బాల్ద వెంకటేష్, భూమండల ఇస్తారి, కొరటికంటి శ్రీధర్ గౌడ్,మోతే మల్లేష్, వస్పరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ఈటల రాజేందర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జీ తోకల శ్రీనివాస్రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజానాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశకిరణం, పేదల పెన్నిధి, రాష్ట్ర సాధనకై నిరంతరం కృషి చేసిన ఉద్యమ నాయకుడు, తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వారి స్వగహంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జీ తోకల శ్రీనివాస్రెడ్డి ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీరు, శంషాబాద్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బయలుదేరి వెళ్లి ఈటల రాజేందర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుణి చల్లని ఆశీస్సులు దీవెనలతో ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో నందంగా ఉండాలని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదువులు చేపట్టాలని మనసారా ఆకాంక్షించారు.

# నూతన పాలకవర్గానికి ఆత్మీయ అభినందన సత్కారం

### అభినందన సత్కారాలు, ఉగాది పురస్కారాలు అభినందనీయం...

### చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,మార్చి 20,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ పరాభవ నామ ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం దేవస్థాన ప్రాంగణములో చౌటుప్పల పురపాలక సంఘం నూతన పాలకవర్గమునకు ఆత్మీయ అభినందన సత్కారం,ఉగాది పురస్కారాల కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ పురపాలక సంఘం నూతన పాలకవర్గమునకు ఆత్మీయ అభినందన సత్కారాలు, ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ ఛైర్మన్ గోశిక వినయ్ కుమార్, 1వ వార్డ్ కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి, 2వ వార్డ్ కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, 3వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, 4వ వార్డ్ కౌన్సిలర్ ఊదరి యాదయ్య , 5వ వార్డ్ కౌన్సిలర్ కొయ్యడ శేఖర్ , 6వ వార్డు కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి, 7వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి , 8వ వార్డు కౌన్సిలర్ బద్రి గాలయ్య, 10వ వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్,15వ వార్డు కౌన్సిలర్ గడ్డం ఇందిర రాజారత్నం, 16వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు,18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ , 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, 20వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హన్నుబాయ్ లకు దేవస్థానం తరఫున ఆత్మీయ అభినందన సత్కారంను ఉగాది పురస్కారములను అందజేసి శాలువాలతో



ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థాన కమిటి అధ్యక్షులు బడుగు జయప్రకాష్ అధ్యక్షత వహించగా, దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ వ్యాఖ్యాతగా వ్యవహరించగా దేవస్థాన ధర్మకర్తలుబడుగు లక్ష్మయ్య,చిక్క నరసింహ ,గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు,గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ, గోశిక నరసింహ, దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్ , గోశిక బాలాజీ , సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్ , శ్రీమతి గోశిక చంద్రకళ నరసింహ,కోశాధికారి బడుగు సుజాత నర్సింహ ,సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్ , ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్ధన్,సమన్వయ కార్యదర్శి బాల్యం అనిల్ కుమార్ తో పాటు మరుద్వతి దేవస్థాన కమిటి అధ్యక్షులు గుర్రం నరసింహ , భావనారుషి కళానికేతన్ అధ్యక్షులు బడుగు బాలరాజు, క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యామ్ , దేవస్థాన ప్రధాన అర్చకులు గంజి నరసింహులు శర్మ , గంజి అనంతరామ కిరీటి, భక్తులు పాల్గొన్నారు.

## కింగ్స్ బజార్ హోమ్ నీడ్స్ జోన్ ప్రారంభం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో )**ఖమ్మం నగరం ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఎస్సార్ అండ్ బిజీఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా సాన్ ఎంటర్ప్రైజెస్ వారి కింగ్స్ బజార్ హోమ్ నీడ్స్ జోన్ ని ఉగాది పండుగ రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు దుగ్గిరాల స్రవంతి కడియాల అనిత కడియాల నీలిమ లు మాట్లాడుతూ మా బజార్లో బ్రాండెడ్ వస్తువులు ఎమ్మార్పీ ధర పై 50% ధరలకే హోమ్ నీడ్స్ ఎలక్ట్రికల్స్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు అందుబాటులో ఉంటాయని ఖమ్మం జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ లెనిన్ వివిఆర్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి మార్చి 20:** జిల్లా పరిధిలో ఎంపిక చేసిన 9 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు డిజైన్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1000, 800 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులను, మౌళిక వసతులు కల్పించేలా ప్రణాళిక చేయాలన్నారు. 9 పాఠశాలల లే ఔట్ లను పరిశీలించి జి౦1 పద్దతిలో అదనపు తరగతి గదులు, ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సంప్, కిచెన్, వాష్ రూమ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్లాన్ ను సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి కోసం నిధులు నాబార్డ్ నుంచి వస్తాయని, నాబార్డ్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ డిజైన్, ఉపయోగించే సామాగ్రి మంచి క్వాలిటీతో ఉండాలని, డిప్యూటీ సీఎం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, ఈ అంశాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. పబ్లిక్ స్కూల్స్ లో ఎంట్రీ గేట్, పార్కింగ్ ఏరియా, వివిధ భవనాలకు వెళ్లేందుకు మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, ప్రీ స్కూల్ బ్లాక్, గ్రౌండ్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ అభివృద్ధి పనులతో కూడిన డిజైన్లు ప్రతి పాఠశాలకు రెండు నుంచి 3 వరకు అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ డిజైన్ మాదిరిగా పబ్లిక్ స్కూల్స్ కు కామన్ డిజైన్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మేర చిన్న, చిన్న మార్పులు చేసుకునే ఆస్కారం ఉంటుందని, ప్రతి తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి వచ్చే విధంగా డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత మండలంకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 9 పబ్లిక్ స్కూల్స్ ను తహసిల్దార్ పరిశీలించి అవసరమైన ల్యాండ్ సర్వే చేయించి, అందుబాటులో ఉన్న పాఠశాల భూమి సరిహద్దులు ఫిక్స్ చేయాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గుర్తించిన 9 పాఠశాలకు స్పోర్ట్స్ గ్రౌండ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు, ప్రీ ప్రైమరీ సెక్షన్ వంటి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్కెచ్ లేఔట్ ప్లాన్స్ ఫైనల్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం ఆర్కిటెక్చర్ రూపొందించిన పలు ప్రణాళికలను కలెక్టర్ పరిశీలించి తుది డిజైన్ తయారి కోసం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్. ఈ. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ దిగిరావాలి.. హామీలు నెరవేర్చాలి - ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ధ్వజం

గన్ పార్క్, హైదరాబాద్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలను దగా చేస్తోందని ఖమ్మం ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. నేడు గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ఆయన, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని 'ఆరు గ్యారంటీల'పై "అధికారంలోకి రాగానే రైతులకు రూ. 15,000 ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, నేడు రైతులను నట్టేట ముంచింది. 27 నెలల బకాయిలను వెంటనే చెల్లించాలి" అని డిమాండ్ చేశారు. "మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి, మహిళల ఓట్లను దండుకుని ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. తులం బంగారం హామీ ఏమైంది?" అని ప్రశ్నించారు."ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతీశారు. వారికి నెలకు రూ. 12,000 భృతి ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలి" అని తాతా మధుసూదన్ పట్టుబట్టారు. "వృద్ధులకు, వితంతువులకు రూ. 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఉన్న పెన్షన్లను కూడా ఏదో ఒక సాకుతో కోత విధిస్తున్నారు. ఇది అత్యంత దారుణం" అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు. మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడం మా ప్రజలకు తెలుసు. గన్ పార్క్ సాక్షిగా మేము డిమాండ్ చేస్తున్నాం.. మీరు ఇచ్చిన ప్రతి హామీని అక్షరాలా అమలు చేయాల్సిందే. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం గడ్డ నుంచి హైదరాబాద్ దాకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని ఎమ్మెల్సీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని, కాంగ్రెస్ డౌన్ డౌన్ మరియు మోసపూరిత హామీలు వద్దు - ప్రజల హక్కులు ముద్దు అంటూ నినాదాలు చేశారు.

# నాలుగో స్తంభానికే ద్రోహమా?

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి బీజేపీ అండ.

పాలకుల కన్ను.. జర్నలిస్టుల స్థలాలపైనేనా?

సొంతింటి కోసం కలం యోధుల పోరు..

కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బీజేపీ డిమాండ్

ఆ హామీలు ఏమయ్యాయి పొంగులేటి? జర్నలిస్టుల దీక్షా శిబిరంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూటి ప్రశ్న




క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి మార్చి 20 : సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విలేకరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. శుక్రవారం ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని, స్థానిక మంత్రుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గద్దెనెక్కాక ఏ వర్గాన్నీ దగా చేయకుండా వదిలిపెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విలేకరులను మోసం చేయడం పాలకుల పతనానికి నాంది అని వారు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల తీరుపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, తన సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించి ఇస్తానని గొప్పలు చెప్పిన మంత్రి పొంగులేటి.. ఇప్పుడు ఆ మాటలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని నిలదీశారు. ఎస్సార్ గార్డెన్స్ (ఫంక్షన్ హాల్) వెనుక జర్నలిస్టుల కోసం గతంలో కేటాయించిన భూమిపై కొందరు పెద్దల కన్ను పడిందని, దాన్ని కబ్జా చేసే ఉద్దేశంతోనే పంపిణీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఈ వ్యవహారంలో తనను లాగొద్దంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాటవేత ధోరణి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అవినీతి, భూకబ్జాలతో వేల కోట్లు వెనకేసుకుంటున్న నాయకులు, సమాజం కోసం పనిచేసే విలేకరుల సొంతింటి కలను నెరవేర్చడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విలేకరుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, మంద సరస్వతి, మారుతినేని వీరభద్ర ప్రసాద్, గడిలా నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా కిట్లు అందజేసిన మోగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, మార్చి 20, క్రైమ్ మిర్రర్ :** రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందిస్తున్న రంజాన్ తోఫా కిట్లు పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని మైనార్టీల కు రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా కిట్లను శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువవుతున్నాయని, రంజాన్ తోఫా ద్వారా ముస్లిం సోదరులకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి హన్ను బాయ్, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, బాబా షరీఫ్, ముస్లిం మత పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గుండెబోయిన రవికుమార్ యాదవ్ కు ఘన సన్మానం

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తప్పక గుర్తింపు ఉంటుంది...

వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్, మార్చి 20, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన గుండెబోయిన రవికుమార్ యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, లక్కారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. గుండెబోయిన రవికుమార్ యాదవ్ కొన్ని ఏండ్లుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం అతని కృషి అభినందనీయమన్నారు, కష్టపడ్డ వ్యక్తికి గుర్తింపు ఇచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు. సీనియర్ నాయకులు లందగిరి భీమయ్య ,దేశట్ల బిక్షం, రేఖ మల్లేశం, గోపనబోయిన మహేశ్ యాదవ్, 7వ వార్డు ప్రధాన కార్యదర్శి పాశం శ్రీనివాస్, బొల్లమోని చంద్రయ్య, బద్రి చిన్న గాలయ్య,ఎర్ర శంకర్, పాశం యుగంధర్, కడుపు ముత్యం, ఎస్.కె సయ్యద్,కడుపు భూపాల్, గోపనబోయిన నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి స్వీకరించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని ఘనంగా సన్మానించిన సట్ల సంతోష్ గౌడ్



**మందమర్రి టౌన్ మార్చ్ 20 క్రైమ్ మిర్రర్:** మాజీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బల్మూరి వెంకట్ ని కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి, ప్రభుత్వ విప్ గా నియమించిన సందర్భంగా మందమర్రి పట్టణానికి చెందిన మాజీ యువజన కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు సట్ల సంతోష్ గౌడ్ వారిని కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కచ్చితంగా గుర్తిస్తుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న అభివృద్ధి గురించి అదే విధంగా సంక్షేమం పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి ఒక్క అర్హులైన కుటుంబానికి అందేవిధంగా పని చేయాలని పేర్కొన్నారు.

# శ్రీరామనవమి వేదిక స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



**చౌటుప్పల్,మార్చి 20, క్రైమ్ మిర్రర్:** ఈనెల 27వ తారీకు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవము సందర్భంగా చౌటుప్పల్ ఆర్టిసి బస్టాండ్ స్థలంలో ఏర్పాటు కొరకై చౌటుప్పల్ పురపాలక చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పురపాలక వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు లతో శుక్రవారం స్థల పరివేక్షణ నిర్వహించి మున్సిపల్ సిబ్బందికి స్థలం శుభ్రం చేయడం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అలాగే దేవాలయ కమిటీకి తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్,దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, కౌన్సిలర్లు దీప రమ్య రాజు, బద్రి గాలయ్య , ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, వెంకటేశం, తూర్పాటి నరసింహ, వరకాల రవి గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శనివారం 21-3-2026

# విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని
# ఉపాధి కార్మికులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
## చేసిన పనికి కార్మికులకు పే స్లిప్ లు ఇవ్వాలి, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి
## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ

**భువనగిరి, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల, పేదల పొట్ట గొట్టడానికి తీసుకువచ్చిన విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికులు పనిచేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరినారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల పని ప్రదేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్యతో కలిసి సందర్శించడం జరిగింది. అనంతరం వారి సమస్యలను తెలుసుకున్న తర్వాత వారిని ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు రెండు పూటల బువ్వ పెడుతు, ఆర్థికంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. అధికారం చేపట్టిన ఈ 11 సంవత్సరాల నుండి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ కార్మికులను అనేక ఇబ్బందులు పెట్టారని అన్నారు. పని ప్రదేశాల్లో తాగడానికి నీళ్లు ఇవ్వకుండా, నిలువ నీడ లేకుండా, వారం వారం చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా, పనిచేస్తున్నప్పుడు ఫోటోలు దిగి పెట్టాలని వేధించారని వేధిస్తున్నారని అన్నారు. ఇప్పుడేమో అసలు ఉపాధి హామీ చట్టం లేకుండా జి రామ్ జి చట్టం తెచ్చి ఉపాధి హామీ కార్మికుల హక్కులను కూడా కాలరాసారని అన్నారు. 100% నిధులనుండి కేంద్రం తప్పుకొని రాష్ట్రా ప్రభుత్వాలు కూడా 40 శాతం నిధులు ఖర్చు చేయాలని పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని నర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ నాలుగు నెలలకు పైగా కార్మికులకు చేసిన పనికి డబ్బులు చెల్లించకపోతే కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాబు కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు నూతన జాబు కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. అనేకమంది పని లేక జాబు కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, నూతన జాబు కార్డులు ఇవ్వాలని, జి రామ్ జి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా పాత చట్టాన్ని అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, ఉపాధి కూలీలు బోమ్మారపు లావణ్య, శిరిష , లక్ష్మి, స్వాతి, సంగీత, ధనలక్ష్మి, క్రిష్ణ, రాంపల్లి శ్రీలత, లావణ్య,మమత, పల్లెపాటి శోభారాణి, లక్ష్మి, ర్యాకల లావణ్య, వరిగంటి రమాదేవి, లక్ష్మి, లావణ్య, గుండ్లపల్లి జ్యోతి, బీటుకూరు నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



### జీతాల పెంపు రావలసిన బాకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఆశవర్కర్ల ధర్నాలి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం రోజు జీతాల పెంపు మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు నిర్వహించిన ధర్న కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

### రైతు భరోసాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి
#### మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని రైతులందరూ ఈనెల 25 లోపు రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఇంతవరకు రైతు భరోసా పొందని అర్హులైన రైతులు కొత్త పాసుబుక్కు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టా పాసు పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా పుస్తకం ఫోన్ నెంబరు వారికి అందజేయాలని వారు తెలిపారు.

### రాకంచెర్లలో ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పూడూరు మండలం రాకంచెర్ల గ్రామంలోని శ్రీ యోగానంద శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించిన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన భజనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కనుమూరు ఆనంద్, పెంటయ్య, గోపాల్, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం
#### డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** గిరిజన తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండమీది తాండ గ్రామపంచాయతీలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను శుక్రవారం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల గ్రామ మాజీ ఎంపిటీసీ సెల్మిళా ఆనందం, పీరంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీరంపల్లి.రమేష్, శంకర్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



### చిన్న కొండూరు జడ్పీహెచ్ఎస్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
#### పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి...
#### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**చౌటుప్పల్,మార్చి 20, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం,చిన్నకొండూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వంటకు ఉపయోగించాలన్నారు. పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు.మరుగుదొడ్లను పరిశీలించి టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆర్.ఓ ప్లాంట్ మంచినీటి సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. నీ జీవిత లక్ష్యం ఏమిటి అని విద్యార్థినిని అడగగా విద్యార్థి పోలీస్ అవుతానని సమాధానం తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఎలా రాస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకొని కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని తెలిపారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచనలు చేశారు. పరీక్షలు వ్రాసే సమయంలో భయాందోళనకు గురి కాకుండా మంచి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. 10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్ లో ఉన్నత చదువులకు వెళ్ళవచ్చని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో పాస్ అవ్వాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వేముల వీరేశం కు ఘన సన్మానం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమితులైన సందర్భంగా జిల్లా నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ మేరకు చిన్నకపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వీరేశం తగిన గుర్తింపు లభించిందని, చీఫ్ విప్‌గా ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్ మెట్టు నాగ శంకర్, వలిగొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు

### భవిష్యత్తుకు భరోసాగా రాష్ట్ర బడ్జెట్ ..
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐలయ్య యాదవ్.



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026 – 27 రాష్ట్ర బడ్జెట్ భావితరాల భవిష్యత్తు కు భరోసాగా ఉంది. మూడు లక్షల 24 వేల 234 కోట్ల ( 3,24,234 )తో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్షలు అనుగుణంగా ఆర్భాటాలకు పోకుండా వాస్తవాలకు దగ్గరగా ఉంది. ఈ బడ్జెట్లో విద్యకు 26,674 కోట్లతో బడ్జెట్లో పెద్దపీట వేశారు ..వైద్యానికి, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి కొరకు రు.33, 688 కోట్ల తో అధిక ప్రాధాన్యత ప్రభుత్వం ఇచ్చింది. వ్యవసాయం, ఇరిగేషన్ కలిపి 45 వేల కోట్లకు పైగా బడ్జెట్ లో పెట్టి రైతులకు కూడా ప్రాధాన్యత ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీలు మైనార్టీలు విద్యార్థి యువత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం .. అభివృద్ధి లక్ష్యంతో బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు కనపడుతుంది. భావి తరాల భవిష్యత్తుకు ఈ బడ్జెట్ లో ప్రభుత్వం బాటలు వేసింది. ఈ బడ్జెట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అధికంగా నిధులు కేటాయింప చేస్తారని ఆశ ఉంది..



### చలివేంద్రం ప్రారంభం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణానికి చెందిన రిక్షా సంఘం అధ్యక్షులు చిరుమర్తి బిక్షం, కర్రే లింగస్వామిలు 7వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పోకల దేవదాస్ లు ప్రారంభించారు.వేసవికాలం సందర్భంగా ప్రజలందరికీ ఉపయోగపడేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, సీనియర్ నాయకులు పార్టీ నర్సిరెడ్డి, నాయకులు పోకల అశోక్, గుండెబోయిన సైదులు, బొబ్బిలి రాంరెడ్డి, చిలువేరు శేఖర్, రంజిత్, జనపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### 25వ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభించిన కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)** సొంత ఇల్లు కట్టుకొని దానిలో కుటుంబ సభ్యుల అందరితో కలిసి ఉండాలని తన చిరకాల కోరిక నెరవేర్చినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి , స్థానిక కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి ఎస్ కే యాకూబ్ బీ ( వయసు 70 సం ) తెలిపారు. లబ్ధిదారులుగా ఎంపిక కావడం నిర్మాణ పనులు ప్రారంభించిన వెంటనే తర్వాత బిల్లులు వెంట వెంటనే పడటం ఎటువంటి ఇబ్బందులు పడకుండా శరవేగంగా ఇల్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అద్దంకి వారి వీధిలో సొంత జాగా ఉన్న ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో అద్దెకు ఉంటూ ఉన్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకొచ్చి పేదింటి సొంతింటి కలను నెరవేర్చడం దానిని మేము రంజాన్ మాసం ఉపవాసాల సమయంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మరో లబ్ధిదారుడు ఎస్ కే షకీల్, రజియా అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో శరవేగంగా రోడ్డ విస్తీర్ణ ఇందిరమ్మ ఇల్లు డ్రైనేజీ మొదలగు పనులు జరుగుతున్నాయని మన ప్రియతమ మంత్రి తుమ్మల అంటే అభివృద్ధిని అన్నారు .

### ఉద్యమకారునికి దక్కిన గౌరవం - సత్తయ్య



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉద్యమకారుడు,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి ప్రభుత్వం విప్ పదవితో గౌరవించడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం సత్తయ్య తెలిపారు.నాడు ప్రజా ఉద్యమం కోసం,నేడు ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేనీ విప్ పదవికి ఎంపిక చేయడం సంతోషింతదగ్గ విషయమని అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.